ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

సోమవారం | 10-02- 2025 సంపుటి: 15 , సంచిక: 312, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## తెలంగాణలోనూ
# డబుల్ ఇంజిన్!

**-బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**
**-ఢిల్లీలో పార్టీ గెలుపుపై శ్రేణుల సంబురాలు**



హైదరాబాద్, ఫిబ్రవరి 9 (ప్రజా కలం ప్రతినిధి)
తెలంగాణలోనూ డబుల్ ఇం జిన్ సర్కార్ రావాల్సిన ఆవశ్యకత ఉం దని, ఆ దిశగా కృషి చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్ని కల్లో బీజేపీ గెలిచిన నేపథ్యంలో ఆదివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సంబురాలు నిర్వహించారు. పార్టీ జెండాలతో కార్యకర్తలు పెద్దఎత్తున ఆఫీస్ వద్దకు చేరుకున్నారు. డప్పులుకొడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా శ్రేణులనుద్దేశించి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. 27ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం రాబోతోందన్నారు. దేశంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్న రాష్ట్రాలు అభివృద్ధి చెందుతోందన్నా రు. ఏపీ, యూపీ, మహారాష్ట్ర, బీహార్ వంటి రాష్ట్రాలే ఇందుకు నిదర్శనమన్నారు. ఢిల్లీలోనూ భవిష్యత్ లో అభి వృద్ధి చేసి చూపిస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. నరేంద్రమోదీ నా యకత్వంలో నీతిమంతమైన పాలనతో అన్ని వర్గాల ప్రజలకు దేశ వ్యాప్తంగా సంక్షేమ కార్యక్ర మాలు అమలు చేయడంతో ఢిల్లీలోనూ డ బుల్ ఇంజిన్ సర్కారు వచ్చింద న్నారు. ఇదేరీతిన తెలంగాణలోనూ ప్ర భుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

సంబురాల్లో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కే లక్ష్మణ్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, నాయకులు చింతల రామచం ద్రారెడ్డితోపాటు తదితరులున్నారు.

## ప్రతి రాష్ట్రంలో సీట్లను
# 50 శాతం పెంచాలి

**- మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్**




హైదరాబాద్, ఫిబ్రవరి 9 (ప్రజా కలం ప్రతినిధి)
రాజ్యాంగపరమైన హక్కుల సాధనకు దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. జనాభా దామాషా పద్ధతిలో నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్రంలోని మోదీ సర్కారు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే.. దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని.. బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి బిమారు రాష్ట్రాల్లో గెలిచే సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చని, దక్షిణాది రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అవసరమే పార్టీలకు ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం తిరువనంతపురంలో జరిగిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. మాతృభూమి ఎడిటర్, ఆహూతుల ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "మెరుగైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ.. కుటుంబ నియంత్రణను పాటించినందుకు దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తారా?" అని కేంద్రాన్ని నిలదీశారు. ఈ చర్య ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. "జనాభా లెక్కల ప్రకారం కాకుండా.. ప్రతి రాష్ట్రానికి 50% సీట్లను పెంచాలి. దీనివల్ల అన్ని రాష్ట్రాల్లో సీట్లు పెరుగుతాయి" అని సూచించారు. ఇదే సూచనను మోదీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

ఒకే దేశం.. ఒకే ఎన్నిక



విధానానికి తాము వ్యతిరేకమని, ఇది ఒకే వ్యక్తి.. ఒకే పార్టీకి నిదర్శనమని.. ఇదే మోదీ రహస్య అజెండా అని ఆరోపించారు. "బీజేపీ, ప్రధాని మోదీ ప్రతిదాన్నీ తమ నియంత్రణలోకి తీసుకునే ప్రయత్నం చేస్తారు. ఇది ప్రజాస్వామ్యానికి పెను ముప్పు. దీన్ని తిప్పికొట్టేందుకు కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి ప్రజలు ఏకమవ్వాలి" అని పిలుపునిచ్చారు. హరియాణాలో కాంగ్రెస్‌ను కేజ్రీవాల్ దెబ్బతీశారని, అది ఆయనకు ఢిల్లీలో ప్రతికూలమైందని, అంతిమంగా బీజేపీ లబ్ధి పొందిందని అభిప్రాయపడ్డారు.

# తుపాకుల మోత

**- 31 మంది మావోయిస్టుల ఎన్‌కౌంటర్**
**-మృతుల్లో 18 మంది పురుషులు, 13 మంది మహిళలు**
**-రాష్ట్ర చరిత్రలోనే రెండో అతిపెద్ద ఎన్‌కౌంటర్**
**-నౌపాడ కాల్పుల ఘటన మరువక ముందే మావోయిస్టులకు మరో దెబ్బ**
**-గడిచిన నెల రోజుల్లో 100 మంది ఎన్‌కౌంటర్**
**-గత ఏడాది 219 మంది హతం**



భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 9 /రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ దండ కారణ్యంలో తుపాకుల మోత మోగింది. మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య భీకర పోరు జరిగింది. ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మృతిచెందగా, పలువురు మావోయిస్టులు గాయపడ్డారు. మృతుల్లో 18 మంది పురుషులు కాగా, 13 మంది మహిళలని తెలిసింది. ఎన్‌కౌంటర్‌ను బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ పాటి ల్ ధ్రువీకరించారు. జనవరి 6వ తేదీన మావోయిస్టులు బీజాపూర్ జిల్లాలో భద్ర తా దళాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని పేల్చివేశారు. ఘటనలో డ్రైవర్‌తో పాటు ఎనిమిది మంది డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్స్‌తో మృతిచెందారు. ఘటనను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను సీరియస్‌గా తీసుకున్నాయి. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కూంబింగ్‌ను ముమ్మరం చేశాయి. తాజాగా పశ్చి మ బస్తర్ ప్రాంతంలోని బీజాపూర్ జిల్లా ఇంద్రావతి నేషనల్ పార్క్ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని సమాచారం అందుకున్న పోలీస్‌శాఖ ఉన్నతాధికారులు డిస్ట్రిక్ రిజర్వ్ గ్రూప్ (డీఆర్జీ), స్పెషల్ టాస్క్‌ఫోర్స్ (ఎస్టీ ఎఫ్), బస్తర్ ఫైట ర్ ఫోర్స్, కోబ్రా బృందా లను రంగంలోకి దింపి కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారు జామున భద్రతా దళాలకు మావోయిస్టులు తారసపడి కాల్పులు ప్రారంభించారు. అప్రమత్తమైన జవాన్లు ఎదురుకాల్పులకు దిగారు. ఇరువర్గాల మధ్య గంట పాటు కాల్పులు కొనసాగాయి. జవాన్ల ధాటికి తాళలేని మావోయిస్టులు కాల్పులు జరుపుతూనే దట్టమైన అటవీ ప్రాంతానికి పరారయ్యా రు. అనంతరం జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఘటనా స్థలంలో 31 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించి, వాటిని నారాయణ్‌పూర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. గాయపడిన మరొకొందరు మావోయిస్టులను సమీప ఆసుపత్రులకు తరలించారు. ఘటనా స్థలంలో ఏకే 47 రైఫిల్స్, సెల్ఫ్ లో డింగ్ రైఫిల్స్, గ్రెనేడ్ లాంచర్లు, పెద్దసంఖ్య లో తుపాకులు స్వాధీనం చేసుకున్నా రు. ఎ దురుకాల్పుల్లో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం సుమారు 600 మంది జవాన్లు కూం బింగ్‌లో పాల్గొంటున్నారు. మరోవైపు పోలీస్‌శాఖ ఉన్నతాధికారులు ప్రస్తుతం మృత దేహాలను గుర్తించే పనిలో పడ్డారు.

**ఇద్దరు జవాన్లు కూడా మృతి..**
ఇదే ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు జవాన్లు కూడా ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు తీ వ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఒకరు డీఆ ర్జీ జవాను కాగా, మరొకరు ఎస్టీఎఫ్‌కు చెం దిన జవాను.

ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే ఇది రెండో అతిపెద్ద భారీ ఎన్‌కౌంటర్ ఇది. గతంలో జరిగిన భా రీ ఎన్‌కౌంటర్‌లో 41 మంది మావోయిస్టు లు మృతిచెందగా, తాజా ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఇటీవల ఛత్తీస్‌గఢ్ ఒడిశా సరిహద్దులోని గరి యాబంద్, నౌపాడ ప్రాంతాల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో 20 మందికిపై మా వో యిస్టులు మృతిచెందారు.

ఇలా గడిచిన నెల రోజుల్లో సుమారు 100 మందికి పైగా మా వోయిస్టులు మృతిచెందారు. గతేడాది చోటుచేసుకున్న ఎదురుకాల్పుల్లో 219 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 49 మంది మావో యిస్టులు మృతిచెందారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పావులు కదుపుతున్నది. దీనిలో భాగంగా భద్రతా దళాలతో ఛత్తీస్‌గఢ్ దండకారణ్యాన్ని జల్లెడ పట్టిస్తున్నది.

# అత్యంత పారదర్శకంగా కులగణన

**కేటీఆర్ ఎలాంటి ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారు**
**ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ మద్దతు**
**పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్**


హైదరాబాద్, ఫిబ్రవరి 9 (ప్రజా కలం ప్రతినిధి)
తెలంగాణలో కుల గణన సర్వే అత్యంత పారదర్శకం గా జరిగిందని, కేటీఆర్ ఎలాంటి ఆధారాలు లేకుండా బీసీకులగణనను తప్పుపడుతున్నారని పీపీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



మండిపడ్డారు. ఎంతో శాస్త్రీయం గా లక్షకు పైగా సిబ్బందిని నియమించి ఇంటింటికి వెళ్లి కులగణన చేపట్టామని ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుం దని, కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే భరించలేక కేటీఆర్ ఏదేదో మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు కులగణన సర్వేను కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పంతో పూర్తి చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ పరోక్షంగా మద్దతు ఇచ్చినట్లే.. రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి సహకరిస్తోందన్నారు. బీజేపీతో ఒప్పందంలో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ ఇప్పటివరకు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించలేదని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చినట్టుగానే.. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ సున్నా వస్తుందని బీఆర్ఎస్ భయపడుతోందన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో కమిషన్ల కొట్లాట

సిద్దిపేట : కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులకు ఎమ్మెల్యేలకు మధ్య కమిషన్ల కొట్లాట జరుగుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శించారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండలంలో పర్యటించిన ఇటీవల రకాల మరణం పొందిన పలువురు మృతుల కుటుంబాలను



పరామర్శించారు. అనంతరం సిద్దిపేటలో యాదవ సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు. బీసీ కులగనన పేరుతో బీసీల సంఖ్యను తగ్గించి చూపారని ఆరోపించారు. యాదవులకు మంత్రి పదవి ఇవ్వకపోవడం దారుణమన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి కులానికి ప్రోత్సాహం అందించి ఎదుగుదలకు కృషి చేశారని చెప్పారు. గొర్రె పిల్లల పంపిణీ చేసి అనేకమందికి ఉపాధి కల్పించిన ఘనత బి.ఆర్.ఎస్ పార్టీకి దక్కిందన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం సీట్లు బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర బడ్జెట్ లో గుండు సున్నా ఇచ్చిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణలో గెలిచిన ఏమి ప్రయోజనం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 11 సార్లు ఢిల్లీకి వెళ్లిన ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ దొరకకపోవడం సిగ్గుచేటన్నారు. రెవెన్యూ శాఖలో 30% కమిషన్ల కోసం కొట్లాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

మంథని, ఫిబ్రవరి 9 : దక్షిణ కాశీగా పేరుగాంచిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి పాటుపడతామని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దేవాదా శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.కాళేశ్వరం ముక్తేశ్వర క్షేత్రంలో ఆదివారం జరిగిన మహా కుంభాభిషేక మహోత్సవానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా మం తులు మాట్లాడుతూ.. కాళేశ్వరం అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. మే నెలలో 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు జరుగనున్న సరస్వతి నది పుష్కరాలకు ప్రభుత్వం తరఫున రూ.25 కోట్లు మంజూరు చేసి అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేస్తామని, నూతన పనులను ప్రారంభించామని తెలిపారు.



బట్టలు మార్చుకొని గదులు, మరుగుదొడ్లు, వివిధ రకాల పనులు చేస్తున్నట్లు తెలిపారు. నూతన మోడల్ బస్టాండ్ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, అచలాపురం వేద పాఠశాల వ్యవస్థాపకుడు దుద్దిల మనోహర్‌శర్మ అవధాని, దేవాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ శ్రీధర్, రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, కలెక్టర్ రాహుల్‌శర్మ, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవాలయ ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి శర్మ, ఆల కార్యనిర్వణాధికారి మహేశ్, మహదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మహిళా మండల అ బందెల సత్తెమ్మ, మాజీ కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వామన్‌రావు, మాజీ జడ్పీటీసీ అరుణ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ఉద్యమనేత వై.అశోక్ కుమార్ ను గెలిపిద్దాం

### టి పి టి ఎఫ్ గజ్వేల్ జోన్ కన్వీనర్ జల్లల శ్రీనివాస్

గజ్వేల్:09 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

కరీంనగర్ నిజాంబాద్ అదిలాబాద్ మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా వై.అశోక్ కుమార్ ని గెలిపించాలని టి పి టి ఎఫ్ గజ్వేల్ జోన్ కన్వీనర్ జల్లల



శ్రీనివాస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వలి అహ్మద్ కోరారు. ఆదివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ పట్టణంలోని లక్ష్మీప్రసన్న, సిరి,ఎలైట్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ వై.అశోక్ కుమార్ తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగ జేఏసీలో ప్రముఖ పాత్ర వహించారని, మరియు ఉమ్మడి మెదక్ జిల్లాలోని డీఎస్సీ లలో జరిగినటువంటి పొరపాట్లను సరి చేయించడంలో ప్రముఖ పాత్ర పోషించారని, విద్యా పరిరక్షణకు ఎంతో కృషి చేస్తున్నారని, అటువంటి వ్యక్తిని ఎమ్మెల్సీగా ఎన్నుకుంటే విద్యారంగానికి చాలా మేలు జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం పోటీ చేస్తున్న ఇతర అభ్యర్థులు వ్యాపార రంగం నుంచి కార్పొరేట్ విద్యారంగం నుంచి వచ్చిన వారి వల్ల విద్యారంగానికి ఎలాంటి మేలు జరగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు సత్యనారాయణ, రామచంద్రం, టి పి టి ఎఫ్ సీనియర్ నాయకులు రామచంద్రం, రాజులు పంబాల ఎల్లయ్య, ఎన్. శంకర్ జోన్ పరిధిలోని మండలాల అధ్యక్షులు నాగరాజు,గోవర్ధన్ రెడ్డి, పర్వతం నరసయ్య, అక్కారం సత్తయ్య ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్ వెంకటయ్య ఇతర ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షునిగా గూడూరి నరేష్

గజ్వేల్:09 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ లోని ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం అధ్యక్ష ఎన్నికలు నిర్వహించడం జరిగింది. అధ్యక్షుని పదవి కోసం ఇద్దరు పోటీ చేయగా ఈ పోటీలో నరేష్



కుమార్ 45 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం జరిగింది. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై భీమ్ అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నా మీద నమ్మకం తోటి నన్ను గెలిపించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం శాయశక్తుల నిరంతరం పోరాటం చేస్తానని గ్రామ ప్రజలకు అన్ని విధాల ముందుంటూ కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాములు, వార్డ్ మెంబర్ రాజు, వార్డ్ మెంబర్ బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీకాంత్, కరుణాకర్, బాబు, రాజు, ప్రవీణ్ కుమార్, మాజీ అధ్యక్షుడు రాజు, మాజీ అధ్యక్షుడు దుర్గయ్య, తాజా మాజీ అధ్యక్షుడు కరుణాకర్, అంబేద్కర్ సంఘం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి లక్ష్మీ ఫౌండేషన్ ఆర్థిక చేయుత

గజ్వేల్:09 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ నాల్గవ వార్డు కు చెందిన నర్సి చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.విషయం



తెలుసుకున్న లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్, మూడవ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 16వ వార్డు బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాకని బిక్షపతి, నాల్గవ వార్డు అధ్యక్షులు ఎక్కల దేవి కనకరాజు యాదవ్, మూడవ వార్డు అధ్యక్షులు శ్రీరామ్ మల్లేశం, గజ్వేల్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు

## వరద కాలువలో పడి ఒకరు గల్లంతు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 09:

నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలంలోని బుస్సాపూర్ వద్ద ఇందిరమ్మ వరద కాలువలో పడి ఒకరు గల్లంతయ్యాడు ఈ సంఘటన ఆదివారం చోటుచేసుకుంది ప్రమాదవశాత్తు వరద కాలువలో పడి పోయి నందువల్ల నీటి విడుదలను ప్రాజెక్ట్ అధికారులు నిలిపివేశారు.గల్లంతయిన వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.






# కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి,ఫిబ్రవరి09 (ప్రజా కలం ప్రతినిధి)

మధుసూదన్ నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం నూతన నగర్ డివిజన్ పరిధిలోని మధుసూదన నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కాలనీలో సుమారు 300 గజాలలో నిర్మించిన వార్డు కార్యాలయాన్ని మధుసూదన నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కు అప్పగించాలని కాలనీవాసులు ఎమ్మెల్యేలు కోరారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మల్కాజిగిరి ఉప కమిషనర్ తో మాట్లాడి తక్షణమే వార్డు కార్యాలయాన్ని మధుసూనగర్ కమ్యూనిటీ హాల్ కు అప్పగించేలా చూస్తానని, మల్కాజిగిరి నియోజకవర్గంలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలు మరియు జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ లో ఎండోమెంట్ స్థలంలో నివాసం ఉంటున్న ప్రజలకు ప్రత్యేక జీవో తీసుకోవచి క్రమబద్ధీకరణ చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే మల్లికార్జున నగర్ లో యు ఎల్ సి లో నివాసం ఉంటున్న ప్రజలకు 118 జీవో ప్రకారం క్రమబద్ధీకరణ చర్యలు చేపడతామని చెప్పారు.

అలాగే గౌతమ్ నగర్ రైల్వే గేట్ వద్ద ఆర్ యు బి నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మల్కాజిగిరిలో నెలకొన్న సమస్యలను ప్రణాళిక బద్ధంగా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.వఫ్ బోర్డ్ సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం సమర్పించాలని తెలిపారు. మధుసూదన్ నగర్ కాలనీ తో తనకు 25 సంవత్సరాల అనుబంధం ఉందన్నారు.మల్కాజిగిరి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను క్రమక్రమంగా పరిశీలిస్తామని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాము యాదవ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కొక్కరి ఒక్కో కథ

న్యూఢిల్లీ : ఇండియా చేరుకున్న ఈ వలసదారుల జీవితాలు ఛిద్రమయ్యాయి. అమెరికా కలలు కంటూ, తమ కుటుంబాలకు మంచి జీవితం ఇద్దామనుకుని అక్కడికి వెళ్లిన వీరి ఆశలు అడియాశలయ్యాయి. భవిష్యత్తు అంతా అస్పష్టంగా మారిపోయింది. ఈ క్రమంలో వారి దీనగాథలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి.అమెరికాలో వర్క్ వీసా ఇప్పిస్తానని నమ్మించిన ఏజెంట్‌కు రూ. 42 లక్షలు ఇచ్చి హర్వీందర్ సింగ్ దారుణంగా మోసపోయాడు. ఆయన పంజాబ్‌లోని హోషియాపుర్‌కు చెందిన తహ్లీ గ్రామం నివాసి. తర్వాత వీసా రాలేదని చెప్పడంతో, ఢిల్లీ నుంచి ఖతర్, అక్కడి నుంచి బ్రెజిల్ వెళ్లి, నానాయాతన పడుతూ అమెరికా చేరుకున్నాడు. ఇప్పుడు ట్రంప్ ఎఫెక్ట్‌తో ఉన్న డబ్బు పోయి, ఎక్కడ మొదలుపెట్టాడో అక్కడికే తిరిగి వచ్చి నిల్చున్నాడు.హర్వీందర్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ.. "ఎలాగోలా బ్రెజిల్ చేరితే, తర్వాత పెరూలో విమానం ఎక్కిస్తామని చెప్పారు. కానీ అలాంటి ఏర్పాటు ఏదీ చేయలేదు. తర్వాత ట్యాక్సీల్లో కొలంబియా, పనామా తీసుకెళ్లారు. అక్కడి నుంచి నౌక ఎక్కిస్తామన్నారు. అదీ లేదు. రెండు రోజుల పాటు అక్రమ మార్గంలో ప్రయాణించాం. తర్వాత పర్వతమార్గంలో ముందుకెళ్లాం. మెక్సికో సరిహద్దుకు వెళ్లడం కోసం మమ్మల్నందరినీ ఒక చిన్న బోటులో కుక్కేశారు. అందులో నాలుగు గంటలు ప్రయాణించిన తర్వాత బోటు తిరగబడింది. దానివల్ల ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. పనామా అడవిలో మరొకరు చనిపోయారు" అని విలపించాడు.దారాపుర్ గ్రామానికి చెందిన సుఖ్‌పాల్ సింగ్ కూడా ఇలాంటి దుస్థితినే ఎదుర్కొన్నాడు. 15 గంటల పాటు సముద్ర ప్రయాణం చేసి, దాదాపు 45 కి.మీ. పర్వతమార్గంలో ముందుకెళ్లాడు. "ఎవరైనా గాయపడితే, వారి పరిస్థితి అంతే. మిగిలేది మరణమే. దారివెంట ఎన్నో మృతదేహాలను చూశాం. ఇక కొద్దిసేపట్లో మెక్సికో సరిహద్దు దాటి అమెరికాలో అడుగుపెడతామనగా, జలంధర్‌కు చెందిన ఓ వ్యక్తి అరెస్టు కావడంతో మా ప్రయాణం అంతా వృథా అయింది. దాంతో మమ్మల్ని 14 రోజులపాటు చీకటి గదుల్లో బంధించారు. సూర్యుడు జాడే లేకుండా పోయింది. అక్కడ వేలాది మంది పంజాబీ కుటుంబాలకు చెందిన యువకులు, పిల్లలు కనిపించారు. అందరిదీ ఒక్కటే దుస్థితి. ఇలా అక్రమ మార్గంలో విదేశాలకు వెళ్లొద్దని కోరుతున్నాను" అని సుఖ్‌పాల్ ఆవేదన వ్యక్తం చేశాడు.భారత్‌కు చెందిన 104 మంది అక్రమ వలసదారులతో అమెరికా నుంచి బయలుదేరిన సైనిక విమానం బుధవారం అమృత్‌సర్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. ఇందులో అమెరికా నుంచి తిరిగి పంపిన వారిలో 33 మంది హరియాణా, గుజరాత్‌ల నుంచి, 30 మంది పంజాబ్ నుంచి, ముగ్గురేసి మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్‌ల నుంచి, ఇద్దరు చండీగఢ్ నుంచి ఉన్నారు. అమృత్‌సర్‌కు తీసుకొచ్చిన వారిలో 19 మంది మహిళలు, 13 మంది మైనర్లు ఉన్నారు. పంజాబ్ మంత్రి కుల్దీప్ వలసదారులతో మాట్లాడి, వారికి ఎలాంటి కేసులు లేకుండా స్వస్థలాలకు పంపిస్తామని భరోసా ఇచ్చారు. అక్రమ వలసదారులను అమృత్‌సర్ పోలీసులు తనిఖీ చేసి, వారి వివరాలను పరిశీలించాక ఇళ్లకు పంపారు.అమెరికా హోంలాండ్ సెక్యూరిటీ డిపార్ట్మెంట్ లెక్కల ప్రకారం, 20,407 మంది భారతీయులకు సరైన పత్రాలు లేవని గుర్తించి, 17,940 మందిని స్వదేశానికి పంపేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విధంగా.. రానున్న రోజుల్లో మరిన్ని భారతీయులు అమెరికా నుంచి తిరిగి రావడం సాధ్యమే.

## ఫిబ్రవరి 11న కలెక్టర్లతో ఈసీ సమావేశం

హైదరాబాద్ : తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ఫీవర్ మెదలైంది. గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. మరో 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ కానుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హింట్ ఇచ్చారు. తాజాగా.. రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక అప్డేట్ ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికలకు వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. పోలింగ్ కేంద్రాలు,బ్యాలెట్‌బాక్స్‌లు, బూత్‌లు సిద్ధం కాగా.. ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కూడా ప్రారంభించింది.ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, పోలింగ్ సిబ్బంది నియామకానికి తెలంగాణ ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు సైతం జారీ చేసింది. బీసీ ప్రత్యేక కమిషన్ త్వరలోనే రిజర్వేషన్ల ఖరారుపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. ఆ నివేదిక ఆధారంగానే ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి ఎన్నికల సంఘానికి ఇవ్వనుంది. ఆ రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదలకు సిద్ధమైంది. పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే శిక్షణను ప్రారంభించారు. ముందగా.. ప్రతి జిల్లాకు 10 మంది చొప్పున మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇచ్చారు. వీరి ద్వారా జిల్లాల్లోని మిగితా సిబ్బందికి శిక్షణ ఇప్పించనున్నారు. ఇప్పటికే మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ పూర్తి కాగా.. రేపటి నుంచి జిల్లాల్లో ట్రైనింగ్ ఇవ్వనున్నారు.సర్పంచ్, వార్డ్‌మెంబర్లు,ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఇతర సిబ్బందిని ఎంపిక చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. సిబ్బంది సంఖ్యను ప్రామాణికంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఒకటి లేదా రెండు దఫాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఫిబ్రవరి 11న హైదరాబాద్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం కానుంది. సమావేశం తర్వాత.. ఎన్నికల షెడ్యూలుపై స్పష్టత వచ్చే ఛాన్స్ ఉందని అధికారులు అంటున్నారు. మె?త్తంగా ఫిబ్రవరి మూడో వారంలో ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## యంత్రాలను వినియోగించి, లక్ష్యాలను అధిగమించాలి

కమాన్ పూర్ : యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రత తో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని సింగరేణి సంస్థ రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.

ఓసిపి-1 ఉపరితల గని నందు ట్రాక్టర్ ఇండియా లిమిటెడ్ కంపెనీ కి చెందిన 40 టన్నుల సామర్థ్యం గల సుమారు 1 కోటి 73 లక్షల విలువ చేసే నూతన క్రేన్ యంత్రాన్ని రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 09.

సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం తొగుట మండలం వేములగట్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న 2004 - 2005 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. దాదాపు 20 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకచోట



కలుసుకొని, కష్ట సుఖాలను పంచుకున్నారు, చిన్ననాడు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులకు సన్మానించి జ్ఞాపిక అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, దాదాపు రెండు దశాబ్దాల క్రితం మేమంతా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని చాలా రోజుల తర్వాత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని, ఇక నుండి ప్రతి సంవత్సరం తప్పకుండా కలుసుకుంటామని ప్రతిజ్ఞ చేయడం జరిగిందని ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి బిజెపిలో భారీగా చేరికలు

### బిఆర్ఎస్ నాయకులను బిజెపిలోకి ఆహ్వానించిన బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్ రెడ్డి

బాలాపూర్, ఫిబ్రవరి 09, (ప్రజా కలం)

మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంలో మీర్పేట్ కార్పొరేషన్



లో బిఆర్ఎస్ నుండి 20 మంది మహిళలు, యువకులు భిక్షపతి చారి ఆధ్వర్యంలో బీజేపీ లో చేరారు. ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్ రెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలో కి స్వాగతం పలికరు.ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు 33 శాతం ఎమ్మెల్యే,ఎంపీ లు గా రిజర్వేషన్ కల్పించిన, ఎస్సీ లను ఏ బి సి ల్లు గా వర్గీకరించిన యుగపురుషుడు మోడీ అన్నారు. తెలంగాణ లో రాబోయేది బిజెపి పార్టీ నే నని అన్నారు. ఈ కార్యక్రమములో కిసరి గోవర్ధన్ రెడ్డి, కార్తీక్, శ్యామ్ , హరిత రెడ్డి , రాధాకృష్ణ, చేరిన వారిలో అర్పిత, రేణుక, మాధురి, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

**-పేద ప్రజలకు సురక్ష ఆసుపత్రి ఉచిత వైద్య సేవలు**

**-ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన అమరగాని ప్రదీప్ కుమార్ కు అభినందనలు**



జూలపల్లి,ఫిబ్రవరి 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో కరీంనగర్ లోని సురక్ష ఆసుపత్రి వారిచే నిర్వహించిన ఉచిత ఎముకల వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది.పెద్ద ఎత్తున ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని వైద్య శిబిరం నిర్వాహకులు అమరగాని ప్రదీప్ కుమార్ తెలిపారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలనేదే తమ లక్ష్యమని,ప్రతీ ఆదివారం తమ సురక్ష ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా ఆదివారం జూలపల్లి లో నిర్వహించిన ఈ శిబిరానికి అపూర్వ స్పందన లభించిందని డాక్టర్ చొక్కారపు రాము సంతోషం వ్యక్తం చేశారు.తమ ఆహ్వానాన్ని మన్నించి మా గ్రామ ప్రజలకు విశేష వైద్య సేవలు అందించినందుకు సురక్ష ఆసుపత్రి అధినేత డాక్టర్ చొక్కారపు రాము కు,వైద్య శిభిరం నిర్వాహకులు ప్రదీప్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ వైద్య శిభిరంలో సురక్ష ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది, గ్రామప్రజలు,తదితరులు పాల్గొన్నారు

# క్రీడలకు క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం

**-ఎమ్మెల్యే విజయరమణా రావు**

**-పల్లవి పాఠశాలలో స్పోర్ట్స్ అకాడమీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

పెద్దపల్లి,ఫిబ్రవరి 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

క్రీడలకు,క్రీడాకారులకు తన వంతు ప్రోత్సాహకాన్ని అందిస్తానని ఎమ్మెల్యే



చింతకుంట విజయరమణా రావు అన్నారు.పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలోని పల్లవి పాఠశాల లో స్పోర్ట్స్ అకాడమీ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యంతో కలిసి ఆదివారం ఎమ్మెల్యే విజయరమణారావు ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగానికి పెద్దపీట వేసిందన్నారు.గ్రామీణ యువకులు పలు క్రీడల్లో రాణించేందుకు రాష్ట్రంలోని ప్రతి గ్రామం లో క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేసి, క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి బడ్జెట్ లో క్రీడారంగాని అధిక నిధులు మంజూరు చేసి ఉత్తమ క్రీడారులుగా తీర్చి దిద్దేందుకు చర్యలు చేపట్టుతున్నట్లు పేర్కొన్నారు.పల్లవి పాఠశాలలో స్పోర్ట్స్ అకాడమీ ద్వారా క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ అందించడం అభినందనీయమన్నారు.పల్లవి పాఠశాల స్పోర్ట్స్ అకాడమీ నిర్వహకులు,పాఠశాల కరస్పాండెంట్ ఎలువాక శోభారాణి-రాజయ్యకు ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ స్పోర్ట్స్ అకాడమీ ద్వారా క్రీడాకారులు పలు క్రీడల్లో ప్రత్యేక శిక్షణ పొంది భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఆదిశగా అకాడమీ ప్రయత్నించాలని,ఇందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,పల్లవి పాఠశాల కరస్పాండెంట్ ఎలువాక శోభరాణి-రాజయ్య సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినిపల ప్రకాష్ రావు,పట్టణ మాజీ కౌన్సిలర్ నుగిళ్ల మల్లయ్య,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషనవేణ సురేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్,నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్,పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల మృతుల కుటుంబాల ను పరామర్శించిన కొప్పుల ఈశ్వర్

ఎండపల్లి ఫిబ్రవరి 09 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామ వాస్తవ్యులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు జానీ



మామయ్య జక్కుల మల్లయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు అదే గ్రామానికి చెందిన నేరెళ్ల మల్లేశం తండ్రి నారాయణ అనారోగ్యం తో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు అలాగే ఎండపల్లి గ్రామానికి చెందిన చీకటి వెంకటేశం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారికి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటాల ముందు నివాళులర్పించి తన ప్రాకాడ సంతాపాన్ని తెలిపారు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వెంట ఎండపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి గాజుల మల్లేశం, పరందాములు, రాజయ్య, పడిదం వెంకటేష్, నారాయణ పోడేటి సత్యం మెరుగు జానీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం వాయిదా

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు**

ఎండపల్లి, ఫిబ్రవరి 09 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలంలోని పలు గ్రామాలలో



జాతీయ నులిపురుగు నివారణ కొరకు సోమవారం నిర్వహించాల్సిన అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం రద్దు అయినట్లు అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పల్లెర్ల లవ కుమార్ తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఉన్నతాధికారు ల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం వాయిదా వేసినట్లు లవ కుమార్ తెలిపారు. భారతదేశం లో నేల ద్వారా సంక్రమించే హెల్మిన్త్ల తో 1-14 వయస్సు గల వారు నులి పురుగుల ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తద్వారా మానసిక, రక్తహీనత బారిన పడకుండా ఉండాలని ముందస్తు జాగ్రత్తగా ఈ మాత్రల పంపిణీ చేసేది ఉండగా అట్టి కార్యక్రమం వాయిదా పడిందని తదుపరి తేదీని వైద్య ఆరోగ్య శాఖ సూచనల మేరకు మళ్లీ తేదీల వారిగా ప్రకటిస్తామని వైద్యాధికారి డాక్టర్ పల్లెర్ల లవ కుమార్ తెలిపారు.

# విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి**

జగిత్యాల ఫిబ్రవరి 09 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

ఆదివారం రోజు జగిత్యాల పట్టణములోని జ్యోతిబా పూలే గురుకుల కళాశాలను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



గౌతమ్ రెడ్డి తనిఖీ చేశారు. హాస్టల్, తరగతి గదులు, నివాస గదులు, మరుగుదొడ్లు మరియు పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కొత్త కామ న్ డైట్ ప్రకారం భోజన వసతి కల్పించడం పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. సంబంధిత గురుకుల పాఠశాల ఇన్చార్జి అధికారికి హాస్టల్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. సంబంధిత జిల్లా అధికారికి హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.


# నేతకాని సంఘం ఆత్మీయ సమావేశం లో శాలువాతో ఘనంగా సన్మానం

ఎండపల్లి, ఫిబ్రవరి 09 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లోని అంబారిపేట గ్రామ నేతకాని కుల సంఘం సభ్యులు అందరు ఆదివారం రోజున ఆత్మీయ సమావేశం నిర్వహించా రు. నేతకాని కుల సంఘం పెద్ద మనుషులు, సభ్యులు, మహిళలు అందరు కలిసి సమావేశం నిర్వహించి సంఘం అంతర్గత సమస్యలు, సంఘం అభివృద్ధికై అందరు ఏకతాటిపై ఉండుకుంటూ సదరు నియమ, నిబంధనలకు, కట్టుబాట్లకు కంకణబద్దులై ఉండాలని నిర్ణయానికి వచ్చారు. ఈ కార్యక్రమంలో అంబరిపేట నేతకాని కుల సంఘం అధ్యక్షులు మోతే సత్యం, ఉపాధ్యక్షులు దర్శనాల నరేష్, యువజన సంఘం అధ్యక్షులు జాడి శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షులు చెరుక శివ మారుతి, ప్రధాన కార్యదర్శి చెరుక మల్లేశం, కోశాధికారి మోతె లక్ష్మణ్, సహాయ కార్యదర్శి దూట నరసింహులు, ప్రచార కార్యదర్శి దర్శనాల తిరుపతి, కార్యవర్గ సభ్యులు దూట సత్యం, మోతె సురేందర్, దర్శనాల రాకేష్, మోతె భూమయ్య, గొల్ల శంకరయ్య, కార్యవర్గ నిర్వహణ అధ్యక్షులు మంచినీళ్ళ కుమారస్వామి సంఘం సభ్యులు అందరూ కలిసి అధ్యక్షులను శాలువాతో ఘనంగా సన్మానించారు నేతకాని సంఘ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అభినందనీయం

**-ఎమ్మెల్యే విజయరమణా రావు**




**సుల్తానాబాద్,ఫిబ్రవరి 09 (ప్రజాకలం జిల్లాప్రతినిధి)**

గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు.ఆదివారం సుల్తానాబాద్ మండలం సుద్దాలలో అవిరినేని లలితమ్మ రాజేశ్వర్రావుల వర్థంతి సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించగా ఎమ్మెల్యే హాజరై వైద్యశిభిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఉచిత మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో ఉన్న ప్రజల వివిధ రకాల వ్యాధులను గుర్తించి ఉచితంగా చికిత్సలు నిర్వహించడంతో పాటు మందులు అందించడం గొప్ప సంకల్పం అన్నారు.గ్రామాలలో నివసించే వారు తమ శరీరంలో ఉన్న రుగ్మతలను గుర్తుపట్టారని తీరా సమయానికి ఆస్పత్రిలోకి వెళితే లక్షలలో ఫీజులు చెల్లించాల్సి వస్తుందని ముందుగానే ఇలాంటి శిబిరాల ద్వారా తమ రుగ్మతలను తెలుసుకొని జాగ్రత్తలు పడడం మంచి పరిణామం తాను గెలిచిన సంవత్సర కాలంలో పెద్దపల్లి జిల్లా లో ప్రభుత్వ ఆసుపత్రి ని 50 పడగల నుండి వంద పడకలకు పెంపొందించామని అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని రానున్న రోజుల్లో మరిన్ని సేవలను అందించి పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను అవిరి నేని కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ శిభిరంలో 350 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగరాజు,డాక్టర్ తాహా,డాక్టర్ కుమారస్వామి,డాక్టర్ కిరణ్ కుమార్ షుగర్,బీపీ,టుడికో పరీక్షలు చేపట్టి రోగ నిర్ధారణ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్రావు,చిలుక సతీష్,సమా రాజేశ్వర్ రెడ్డి,అవిరినేనీ చందర్ రావు,గోపాల్ రావు తోపాటు తదితరులు పాల్గొన్నారు.




# అనాధలు లేని సమాజం నిర్మించాలి

- ప్రతి ఒక్కరూ తమకున్న దాంట్లో కొంత సహాయం చేయాలి
- సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్
- సమతా ఫౌండేషన్ సభ్యుడు చీమల ఆనంద్ తల్లి జ్ఞాపకార్థం అనాధ పిల్లలకు అన్నదానం

గోదావరిఖని, ఫిబ్రవరి 9 : (ప్రజా కలం ప్రతినిధి)

మనమంతా అనాధలు లేని సమాజాన్ని నిర్మించడానికి కృషి చేయాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ లు అన్నారు. ఈ మేరకు ఆదివారం రామగుండం మూడవ డివిజన్ న్యూ పోరట్ పల్లి కి చెందిన సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ ప్రధాన కార్యదర్శి చీమల ఆనంద్ మాతృమూర్తి చీమల కమల 11వ వర్ధంతిని గోదావరిఖనిలోని బాలల సంరక్షణ సంస్థ అనాధ పిల్లల మధ్యన జరుపుకుని అన్నదానం చేశారు.

ఈ కార్యక్రమానికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ దంపతులు తమ సభ్యులతో హాజరై ఆశ్రమంలోని 20 మంది చిన్నారులకు అన్నం వడ్డించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా ఫౌండేషన్ ద్వారా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. సమతా ఫౌండేషన్ సభ్యులు ప్రతి కార్యక్రమానికి హాజరై తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ధన్యవాదములు తెలిపారు. ప్రార్థించే పెదవుల కన్నా, సహాయం చేసే చేతులే మిన్నా అని తమ దగ్గర ఉన్నదాంట్లో ఇలాంటి చిన్నారులకు కొంత సహాయం చేయాలని కోరారు. తమ సభ్యుడు చీమల ఆనంద్ తన తల్లి జ్ఞాపకార్థం ఈ చిన్నారుల మధ్య వర్ధంతిని జరుపుకోవడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. అనాథలను నివారించడానికి సమాజం, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం నుండి సమిష్టి కృషి అవసరం అని తెలిపారు. వారి కుటుంబాలను బలోపేతం చేయడం, పునరావాస కార్యక్రమాలను ప్రోత్సహించడం, ఇలాంటి ఆశ్రమాల వంటి స్వచ్ఛంద సంస్థలకు మద్దతు ఇవ్వాలన్నారు. పన్ను ఆదా చేసే విరాళాల ఎంపికలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా, మనం గణనీయమైన ప్రభావాన్ని చూపగలమన్నారు స్వచ్ఛందంగా, విరాళం ఇవ్వడం లేదా అవగాహనను వ్యాప్తి చేయడం ద్వారా ప్రతి ఒక్కరూ ఏదో ఒక విధంగా సహకరించవచ్చని తెలిపారు. అనాథలు లేని సమాజాన్ని నిర్మించడానికి మనమందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమత సైనిక దళ్ నాయకులు, సమతా ఫౌండేషన్ సభ్యులు కుమ్మరి యువరాజ్, జిమ్మిడి అశోక్, చందనగిరి శివప్రసాద్, జిమ్మిడి శాంతి కుమార్, చీమల సునీత కాంగ్రెస్ పార్టీ మూడవ డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్, ఈదునూరి జమున బాలల సంరక్షణ సంస్థ నిర్వాహకులు పోచంపల్లి రాజయ్య, ఆశ్రమంలోని చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# తబితా ఆశ్రమం లో పుట్టిన రోజు వేడుకలు..

**- ఆశ్రమ పిల్లలకు అన్నదానం నిర్వహించి ఆశీస్సులు అందజేసిన ఏఐటియుసి వై. గట్టయ్య దంపతులు.**




గోదావరిఖని, ఫిబ్రవరి 8: (ప్రజా కలం ప్రతినిధి) రామగుండం తభితా ఆశ్రమం లో ఉన్న పిల్లలకు అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్ పుట్టిన రోజు సందర్భంగా లెనిన్ తల్లి తండ్రులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి మాజీ అధ్యక్షులు వై గట్టయ్య, వారి సతీమణి రాజేశ్వరి దంపతులు ఆదివారం ఆశ్రమ పిల్లల సమక్షంలో తన కుమారుడు లెనిన్ చే పుట్టిన రోజు కేక్ ను కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆశ్రమ పిల్లలకు అన్నదానం నిర్వహించి వారికి శుభాశీస్సులు అందజేశారు. ఆశ్రమ పిల్లలందరూ మంచిగా చదువుకొని దేశానికి సేవలు అందించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని గట్టయ్య ఆకాంక్షించారు. నిరాశ్రయులైన పిల్లలను చేరదీసి వారికి జీవనం తో పాటు విద్యా బుద్ధులు చేప్పిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ విమల దంపతుల ను గట్టయ్య అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఖని లో దూర విద్యను దూరం చేయద్దు

## - ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్డిఎల్సిఈ దూర విద్యా అధ్యయన కేంద్రం యాధావిధిగా కొనసాగించాలి
## - కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ లను కోరిన మద్దెల దినేష్

గోదావరిఖని, ఫిబ్రవరి 9: . (ప్రజా కలం ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న ఎస్డిఎల్సీఈ దూర విద్యా అధ్యయన కేంద్రాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ కాకతీయ యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్ లను కోరడం జరిగిందని ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్డిఎల్సిఈ అధ్యయన కేంద్రం గత 26 సంవత్సరాల కు పైగా విజయవంతంగా కొనసాగుతున్నదని ఆయన పేర్కొన్నారు.




యూజీసీ నిర్ణయంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని 21 సెంటర్ల లో పని చేస్తున్న దాదాపు 50 మంది కౌన్సిలర్లు, సిబ్బంది ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) దేశవ్యాప్తంగా తీసుకొచ్చిన నిబంధనలలో భాగంగా యూనివర్సిటీ పరిధిలో ఉన్న కళాశాలల్లో రెగ్యులర్ డిస్టెన్స్ కోర్సులు నిర్వహించాలని ఈ మధ్యకాలంలో ఒక జీఓ తీసుకువచ్చారని, ఈ జీఓతో ఉన్నత విద్య అభ్యసించాలనే కళ పేద విద్యార్థులకు అందని ద్రాక్షలాగ మారిందన్నారు. గతంలో కాకతీయ యూనివర్సిటీ ఉమ్మడి జిల్లాలో కరీంనగర్, వరంగల్, ఖమ్మం, అదిలాబాద్ పరిధిలో ఉండేవని, కరీంనగర్ జిల్లాకు శాతవాహన యూనివర్సిటీ వచ్చినప్పటికీ డిస్టెన్స్ కోర్సులు మాత్రం కేయూ పరిధిలోనివి నడుస్తున్నాయని, శాతవాహన యూనివర్సిటీలో డిస్టెన్స్ కోర్సులు ఇంకా ప్రారంభం కాలేదని ఆయన పేర్కొన్నారు.

యూజీసీ నిర్ణయంతో కరీంనగర్ జిల్లాలోని పలు అధ్యయన కేంద్రాలలో డిగ్రీ, పీజీ, కోర్సుల్లో ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు తీసుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు.

మాంచెస్టర్ ఆఫ్ ఇండియా గా పేరుపొందిన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నాలుగు లక్షలకు పైగా జనాభా ఉందని, వివిధ కారణాలతో చదువు ఆపేసిన విద్యార్థులకు, నిరుద్యోగులకు, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కేయూ దూర విద్య అధ్యయన కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతున్నదని ఆయన అన్నారు. సుమారు గత ఇరవై ఆరు సంవత్సరాల కాలం నుండి గోదావరిఖని డిగ్రీ కళాశాలలో కేయూ దూర విద్యా అధ్యయన కేంద్రం నడుస్తున్నదని, ఎంతో మంది విద్యార్థులు ఈ అధ్యయన కేంద్రంలో డిగ్రీలు పూర్తి చేసి జీవితంలో ఉన్నత స్థాయిలో, ఒక ఉన్నత స్థితిలో స్థిరపడ్డారని ఆయన అన్నారు. ముఖ్యంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం సింగరేణి బొగ్గు బావులు, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సీఎల్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించిన అనేక మంది ఉద్యోగులు ఈ అధ్యయన కేంద్రంలోనే చదివి ప్రమోషన్లు పొందారని పేర్కొన్నారు.

ప్రస్తుతం స్థానిక పాలకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు కూడా ఇక్కడి స్టడీ సెంటర్లో విద్యనభ్యసించారని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న స్టడీ సెంటర్ల లో విద్యను అభ్యసించాలంటే చాలా దూరం వెళ్ళవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన అన్నారు. దాదాపు 40 నుండి 70 కిలోమీటర్ల దూరంలో కేయూ పరిధిలో నడుస్తున్న మూడు జిల్లాల్లో దూరవిద్య అధ్యయన కేంద్రాలు ఉన్నాయని, విద్యార్థులను, నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లోనే పాత పద్ధతి లాగా ఎస్డిఎల్సి ఈ స్టడీ సెంటర్ ను యదావిధిగా కొనసాగించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ పక్షాన మరియు స్థానిక విద్యార్థుల, నిరుద్యోగుల ద్వార వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ లను కోరడం జరిగిందని తెలిపారు.

# జ్వాలా ట్రస్ట్ కూరపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

మంగపేట ఫిబ్రవరి09 (ప్రజా కలం ప్రతినిధి)

జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కూరపాటి పౌండేషన్ ఆధ్వర్యంలో కూరపాటి ఆసుపత్రి సహకారంతో ఆదివారం మంగపేట ఉన్నత పాఠశాల లో ఉచితంగా మేగా మెడికల్ క్యాంపు




నిర్వహించారు సుమారుగా 200 మందికి పైగా అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ ఆధునిక జీవన విధానం లో వచ్చిన మార్పుల వలన ప్రజలు వారి ఆధునిక జీవన విధానంలో జంక్ ఫుడ్ కి అలవాటు మంచి నీరు తక్కువగా తాగడం వల్లనా పీచు పదార్థాలు తీసుకోకపోవడం వలన పైల్స్ ఫిషర్ ఫిస్టులా వంటి వ్యాధులతో బాధపడుతున్నారు అలాంటి వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని రోజుకు 5 లీటర్ల వాటర్ పీచు పదార్థాలు తీసుకోవాలని డాక్టర్ కూరపాటి రమేష్ సూచించారు డాక్టర్ కూరపాటి రాధిక స్త్రీల వైద్య నిపుణురాలు మాట్లాడుతూ స్త్రీలలో తరుచుగా వచ్చు గర్భసంచి సమస్యలు అండాశయా కంతులు గురించి మాట్లాడుతూ ఒకవేళ ఆపరేషన్ అవసరం అయితే ల్యాప్రో స్కోపిక్ ధ్వారా అతితక్కువ ఖర్చుతో ఆపరేషన్ చేస్తామని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో జ్వాలా ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ ట్రస్ట్ సభ్యులు కూరపాటి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శుభ కార్యక్రమాలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మంగపేట ఫిబ్రవరి 09 (ప్రజాకలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ ఆదేశాల మేరకు మంగపేట మండల కేంద్రంలోని సాదు స్వప్న రాజు ల కుమార్తెలు హిమశ్రీ, జాహ్నవిలకు నూతన వస్త్ర ఫలపుష్పలంకరణ వేడుకకు హాజరై దీవించగా అదేవిధంగా మండలంలోని రమణక్కపేట గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొంకతి సాంబశివరావు మేనకోడలు పెద్దబోయిన ముకుంద రావు కనకలక్ష్మి ల కుమార్తె జస్మిత కి ఓణీల కార్యక్రమానికి



హాజరై చిన్నారి ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఏం పెళ్లి సమ్మయ్య,జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకటరెడ్డి సయ్యద్ హుస్సేన్ ఇందారపు లక్ష్మన్ గంగినేని శేషగిరి గుమ్మల మల్లికార్జున్ బసరుకాని నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్ పాలనలో సాధ్యం-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## నందిగామలో అంబరానంటిన ఎస్సి వర్గీకరణ విజయోత్సవ సంబురాలు
## దప్పు దరువులతో ఆనందం వ్యక్తం చేసిన మాదిగ,మాదిగ ఉప కులాలు




(నందిగామ ,ఫిబ్రవరి 09 ప్రజాకలం ప్రతినిధి ): ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎస్సి వర్గీకరణతో బడుగు బలహీన వర్గాలకు సమాన్యాయం జరుగుతోందని ఎస్సీ వర్గీకరణ..సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ కే సాధ్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మాదిగ. మాదిగ ఉప కులాలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీలో ఆమోదించడంతో నందిగామ మండల కేంద్రంలోని ముఖ ద్వారంలో ఆదివారం రంగారెడ్డి జిల్లా మాజీఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ,పార్లమెంట్ సభ్యుడు నీలం మధు ముదిరాజ్ ముఖ్య ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని మాదిగ. మాధిగాఉప కులాలు అధిక సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహం నుండి బాబు జగజీవన్ విగ్రహం వరకు డప్పు దరువులతో ర్యాలీ నిర్వహించారు. దళితుల పక్షాన ఆనాడు అంబేద్కర్ పోరాడితే నేడు సీఎం రేవంత్ రెడ్డి పోరాడుతున్నారని వారికి ఎప్పుడు రుణపడి ఉంటామని అన్నారు.


అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. బడుగు బలహీనవర్గాల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పరిపాలనలో దళితులను పట్టించుకున్న పాపాన పోలేదని టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపడితే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని బూటకపు మాటలు చెప్పి గద్దెనెక్కిన కెసిఆర్ కు ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ఏనాడు తప్పలేదని ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని సీఎం రేవంత్ రెడ్డి సారాధ్యంలో అమలు చేసి తీరుతామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ బీసీ కులగలలతో ప్రతి ఒక్కరికి సమన్యాయం చేకూరుతుందని ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ పాలనలోని బడుగు బలహీన వర్గాలకు సమన్యాయం చేకూరాలన్నారు

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి శివంశంకర్ గౌడ్ ,ఎంపిటిసిలు చంద్రపాల్ రెడ్డి ,కొమ్ము కృష్ణ ,కుమారస్వామి గౌడ్ ,నాయకులు జంగా నర్సింలు యాదవ్ ,హరినాథ్ రెడ్డి ,కావలి కృష్ణ ,జిల్లెల్ల రాం రెడ్డి ,ఎదిరే శ్రీకాంత్ గౌడ్ ,శివగాళ్ల సుమన్ ,బంట్రపు లింగం ,పసుల బుచ్చయ్య ,పబ్బే శ్రీశైలం ,కుందరం వెంకట్ రెడ్డి ,అంతయ్య ,జంగారి రాములు ,యువజన సంగం మండల అధ్యక్షుడు వెంకట్ చారి ,బి జంగయ్య ,కృష్ణయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

ఎండపల్లి, ఫిబ్రవరి 09 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం లోని స్థంభంపెల్లి గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రాంగణంలో ఆదివారం రోజున ఆలయ అర్చకులు, గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించా రు. ఈ ఉత్సవంలో పాల్గొన్న ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్



కుమార్ ఆలయం లో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి, శాలువా తో ఎమ్మెల్యేను ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చింతల రాజయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యాగండ్ల గంగయ్య యాదవ్, చెంబర్తి కొమురయ్య యాదవ్, సంగనబట్ల దినేష్ మెరుగు నరేష్, మెరుగు మురళి, గ్రామ మాజీ సర్పంచ్ చల్లూరి రామచంద్రం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువులో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## -40ఏళ్ళ తర్వాత కలిసిన మిత్రులు
## -ఆట, పాటలతో మురిసిపోయిన పూర్వ విద్యార్థులు.



పాలేరు ఫిబ్రవరి 09(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండలం పరిధిలోని ఆదివారం జీళ్ళచెరువు గ్రామంలో 1984-85 సంవత్సరంలో పదో తరగతిలో చదివిన 33మంది విద్యార్థులు నాలుగు దశాబ్దాల విరామం తర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు. హైదరాబాద్, ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట, ఇతర రాష్ట్రాలలో జీవనం సాగిస్తున్న పూర్వ విద్యార్థులు ఆదివారం వంటి వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన ఈ విద్యార్థుల హృదయాలు మళ్లీ బాల్యం వైపు పయనించాయి. పాఠశాల ప్రాంగణంలో అడుగుపెట్టగానే నాలుగు దశాబ్దాల కిందటి జ్ఞాపకాలు ఒక్కసారిగా కళ్లముందు మెదిలాయి.

గడియారం ఒక్కసారిగా గతాన్ని తట్టి లేపినట్లు, నాటి రోజులు మళ్లీ జీవం పోసుకున్నట్లుగా అనిపించింది. గురువులు శ్రీరాములు, కోటేశ్వరరావు, పద్మతులసి కలిసిన మధురక్షణాలను గుర్తు చేసుకున్నారు. అప్పట్లో విద్యాబోధనతోపాటు మార్గనిర్దేశం చేసిన గురువులను మళ్లీ కలుసుకోవడం విద్యార్థులకు అపూర్వమైన అనుభూతినిచ్చింది. గురువులను ఘనంగా సత్కరించారు.

“మీరు మేము సాధించిన విజయాలకు మూలసూత్రం,” అంటూ విద్యార్థులు గురువులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సమ్మేళనంలో హాజరైన ప్రతి విద్యార్థి తన అనుభవాలను పంచుకుంటూ, బాల్యంలో జరిగిన సంఘటనలను మళ్లీ తలచుకుంటూ ఆనందానికి లోనయ్యారు. చిలిపి చేష్టలు, క్లాస్ రూమ్ లో జరిగిన సరదా సంఘటనలు, శిక్షలు, మిత్రుల మధ్య జరిగిన చిన్న చిన్న మనస్పర్థలు ఇవన్నీ మళ్లీ హాస్యభరితంగా చర్చించుకున్నారు. కొంత మంది కన్నీరు పెట్టుకున్నారు. పూర్వ విద్యార్థులు గుంపులుగా చేరి తమ మిత్రబంధాన్ని మరింతగా పెంచుకునేలా, ఒక్కొక్కరికి తెలియని సంగతులను ఇతరుల నుంచి తెలుసుకుంటూ, ఈ సమ్మేళనాన్ని మరింత మధురంగా మలచుకున్నారు.

విద్యార్థులు సందడిగా ఆటలు, పాటలు ఆడారు. సమ్మేళనాన్ని మరింత ఉల్లాసంగా మార్చేందుకు అనేక వినోద కార్యక్రమాలు నిర్వహించారు. గురువులు కూడా విద్యార్థులతో కలిసి కొన్ని సరదా క్షణాలు గడిపారు. నాటి పాఠశాల రోజుల్లో గురువులుగా మందలించిన వారు, ఇప్పుడు విద్యార్థులతో సరదాగా పాల్గొనడం అందరిని ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో టి.జగన్, ఐతగాని రామకోటి, కుమ్మరికుంట్ల సత్యం, ఐతగాని వెంకటేశ్వర్లు, హుస్సేన్, సుదీర్, రమేష్, నర్సింహారావు, పోటు కోటేష్, కె.సుధీర్, జ్యోతి, అనసూర్య, మధుప్రియ, గీత, రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

# నైలాన్ తాడుతో ఫ్యానుకు ఉరివేసుకొని యువతి మృతి

## -కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై ఆర్ ఉమాసాగర్

ఎండపల్లి, ఫిబ్రవరి 09 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన సందెవేని గంగజమున-శ్రీనివాస్ కులం



యాదవ అను దంపతులకు ముగ్గురు బిడ్డలు సంతానం కాగా అందులో ఇద్దరి బిడ్డలకు వివాహాలు అయినాయి మూడవ బిడ్డ అయిన మృతస్థురాలు సందేవేని శ్రీవాణి తండ్రి శ్రీనివాస్ వయస్సు 23 సంవత్సరాలు కులం యాదవ గ్రామం కొండాపూర్ అను ఆమే ప్రస్తుతం ధర్మారం లోని స్వామి వివేకానంద డిగ్రీ కాలేజీ లో డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతుంది మృతస్థురాలు కు ఎంత చదివిన తనకు చదువు ఎక్కడం లేదని ఎలాంటి ఉద్యోగం రాదనే ఉద్దేశ్యం తో మరియు తన ఇద్దరు అక్కల పెళ్లిలకు తల్లిదండ్రులు కష్టపడ్డారని తాను తల్లిదండ్రులకు భారం కావద్దననే ఉద్దేశంతో జీవితంపై విరక్తి చెంది ఈరోజు తేదీ 09.02.2025 ఆదివారం రోజున సాయంత్రం 5:30 గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో నైలాన్ త్రాడుతో ఫ్యాన్ కు ఉరివేసుకొని చనిపోయింది అని మృతురాలు తల్లి సందేవేని గంగ జమున ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆర్ ఉమాసాగర్ తెలిపారు.




## కామ్రేడ్ కర్నాటి యాదగిరి సంతాప సభ

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09 (ప్రజా కలం)

సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ యాదగిరి సంతాప సభను పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లీలోని NR భవన్లో నిర్వహించారు. ఈ సభకు సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ అధ్యక్షత వహించారు. NZB డివిజన్ కార్యదరి వెంకన్న మాట్లాడుతూ.. నిజాయితీపరుడు మరణించిన తర్వాత కూడా తన శరీరాన్ని నేత్రాలను దానం చేసిన అత్యంత త్యాగపూరితమైన జీవితం అయినది అన్నారు.

## ఓవర్సీస్ స్కాలర్షిప్ నిధులు విడుదల చేయాలి: MLC కవిత

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09 (ప్రజా కలం)



అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్ నిధులు విడుదల చేయాలని MLC కవిత అన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద వివిధ దేశాల్లో చదువుకుంటున్న తెలంగాణ విద్యార్థులతో BRS ఎమ్మెల్సీ కవిత జూమ్ మీటింగ్లో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. కాంట్రాక్టర్లకు డబ్బులు విడుదల చేస్తున్నారు కానీ, విద్యార్థుల చదువుకు బకాయిలు విడుదల చేయడానికి మాత్రం డబ్బులు లేవా అని ప్రశ్నించారు. తక్షణమే నిధులు విడుదల చేయాలన్నారు.

## తొండల గోపవరం గ్రామంలో త్రాగునీరు సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు

మధిర ఫిబ్రవరి 9 (ప్రజా కలం ప్రతినిధి)

మధిర నియోజకవర్గం లో తొండల గోపవరం గ్రామానికి గతంలో స్థానికంగా ఉపయోగించుకునేందుకు బోర్ ఉండగా ఆ బోరు లో నీరు అడుగంటి పోయింది దీనికి తోడు మిషన్ భగీరథ నుంచి వచ్చే నీరు రైల్వే ట్రాక్ నిర్మాణం వల్ల ట్రాక్



యువతల వైపు గల గ్రామాలకు నీరు నిలిచిపోవడంతో తొండల గోపవరం ప్రజలు గత కొన్ని రోజులుగా నీటి సమస్య ఎదుర్కొనుచుండగా స్థానిక నాయకులు మదిర వ్యవసాయమార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మరియు కాంగ్రెస్ నాయకులు కలిసి సొంత ఖర్చులతో తొర్లపాడు ట్యాంకు వెళ్ళు బోర్ నుంచి తొండల గోపవరం గ్రామానికి వెళ్లే కలెక్షన్ కు లింకింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ, నరెడ్ల వెంకటరెడ్డి ,షేక్ ఖాన్న సాహెబ్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కాశీ బోయిన శ్రీనివాసరావు కాశి బోయిన శేషు కుమార్ వేల్పుల సాంబయ్య షేక్ బికార్ సాహెబ్ మామిళ్ల నరేష్ పి సురేష్ బొబ్బిళ్ళ వీర వెంకయ్య వేల్పుల ప్రవీణ్ వేల్పుల సత్యనారాయణ కాశీబోయిన సీతయ్య బాబు షేక్ ఉద్దండు ఆకాష్ తదితరులు పాల్గొన్నారు

## మధ్య ప్రదేశ్ కూలీలకు దుస్తు లు పంపిణి

మధిర ఫిబ్రవరి 9 (ప్రజా కలం ప్రతినిధి)

మధిర టౌన్ లో ప్రముఖ సామాజిక సేవకులు మధిర ఆశ మిత్ర ఆరోగ్య పరివేక్ష కులు లంకా కొండయ్య బృందం లంకా సేవా ఫౌండేషన్ ద్వారా నడుపుతూన్న మహాత్మాగాంధీ ఉచిత పాత బట్టల కేంద్రం ద్వారా ఈరోజు కొండ య్య గృహ ప్రాంగణం లో మధ్య ప్రదేశ్ నుండి వచ్చిన మిర్చి కూలీలకు 50 కుటుంబాలకు సరి పడ పాత వస్త్రాలు కొండ య్య చేతులు మీదుగా వారికీ అందజేసినారు. వీరు నిరుపేద గిరిజన గోత్తి కోయ కుటుంబాల వారు మధ్య ప్రదేశ్ నుండి మధిర మండలం, ఎర్రుపాలెం మండలం లో గల గ్రామాల్లో రైతు లకు మిర్చి కూలీ లు గా వచ్చి మధిర లో మెయిన్ రోడ్డు లో పచారీ సరుకులు కొను గోలు నిమిత్తం కిరాణా కోట్లు వద్ద సంచారిస్తూ ఉండగా కొండ య్య చూసి వారికీ మంచి నీళ్లు ఇచ్చి, వారికీ కావలిసిన బట్టలు పంచి పెట్టి మాన వత్వం చాటుకున్నారు. అదే విధంగా అనేక మంది మధిర చుట్టూ ప్రక్కల ప్రాంతాల రైతు సోదర్లు, ఆర్య వైశ్య కుటుంబం లు ఉద్యోగఉపాధ్యాయ కుటుంబం లు వ్యాపార స్టుల కుటుంబంలు ఉచితం గా మహాత్మా గాంధీ ఉచితపాత బట్టలు కేంద్రంనకు బట్టలు దానం చేసి మానవత్వం నిలుపు కున్నారు అని కొండ య్య తెలిపారు. అదే విధంగా ఈ చిన్న సేవా సహాయం నాకు సహ కరిస్తున్న దాతలకు పాత్రికేయ మిత్రులుకు కొండ య్య హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమం లో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.




## సెల్ఫీ వీడియో విడుదల చేసిన యువతి

### - తనకు న్యాయం చేయాలంటూ సెల్ఫీ వీడియో లో పోలీసులను కోరిన యువతి



ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం ఫిబ్రవరి 09: భద్రాచలం పట్టణం లోని మెడికల్ కాలనీ కి చెందిన భరణి వెంకట కార్తీక్ అనే యువ న్యాయవాది తనను పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసిన యువతిని నేనే అని ఎట్టకేలకు సదరు యువతి ఆదివారం సాయంత్రం ఒక సెల్ఫీ వీడియో ను విడుదల చేసింది. అందులో తనకు కార్తీక్ తో పరిచయం ఎలా ఏర్పడింది, తనను కార్తీక్ పెళ్లి చేసుకుంటానని ఎలా మోసం చేసాడు, తదుపరిగా యువతి జిల్లా ఎస్పీ రోహిత్ రాజును కలిసి జరిగిన విషయాన్ని వివరించినట్లుగా తెలిపింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశానుసారం భద్రాచలం టౌన్ పోలీసులను సంప్రదించి జరిగిన విషయాన్ని తెలియజేసానని, అనంతరం కార్తిక్ ను టౌన్ పోలీసులు స్టేషన్ కి పిలిపించి జరిగిన విషయం పై వివరణ కోరి. ఇరువర్గాలు మాట్లాడుకొని విషయాన్ని సెటిల్ చేసుకోవాలని టౌన్ సీఐ తెలిపారని.పోలీసులు విషయాన్ని సెటిల్ చేసుకోమని చెప్పినప్పటికి కార్తిక్ అందుకు భిన్నంగా వ్యవహారిస్తూ ముందేమో పెళ్లి చేసుకుంటానని చెప్పి, మొహం చాటేస్తా నేను పెళ్లి చేసుకోను.. నీకు ఇష్టం వచ్చింది చేసుకో అని కార్తిక్ సదరు యువతీతో తెగించి చెప్పాడని, అందుకే తాను కూడా విసిగి పోయి టౌన్ పోలీస్ స్టేషన్ లో కార్తిక్ పై ఫిర్యాదు చేసానని, అదే రోజు పోలీసు లు కేసు నమోదు చేసారని, కాగా ఈ విషయాన్ని తెలుసుకున్న కార్తిక్ పరరాయ్యాడని, వీలైనంత త్వరగా పోలీసులు కార్తిక్ ను పట్టుకొని తనకు న్యాయం చేయాలంటూ అని ఆ వీడియోలో తన బాధను, ఆవేదనను వెళ్ళగక్కింది.

## యువ కవి దార శ్రీకాంత్ కు జాతీయస్థాయి కవిత పురస్కారం.




పాలేరు ఫిబ్రవరి 09(ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండలం పరిధిలోని ఆదివారం జక్కేపల్లి గ్రామానికి చెందిన యువ కవి దార శ్రీకాంత్ రాసిన కవిత "గెలుపు" కవితకు జాతీయ స్థాయి పోటీలో పురస్కారం లభించింది. తెలంగాణ రాష్ట్రంలోని సాహితీ సమస్త అక్షరాల తోవ నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలో కృషి అనే అంశం మీద జాతీయ కవితల పోటీలు నిర్వహించారు. ఇందులో దార శ్రీకాంత్ రాసిన కవిత "గెలుపు" అనే కవితా పురస్కారానికి ఎంపికైంది. ఖమ్మంలో జెడ్పి మీటింగ్ హాల్ లో ఉత్తమ కవితా పురస్కారాన్ని అందించారు. అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్, ఘనంగా సత్కరించారు.

## నేటి ఎస్ సి వర్గీకరణ ప్రకటన

# ముప్పయేళ్ల మాదిగల ఉద్యమ విజయమే !

### మాదిగలకు 11 శాతం తో పాటు మొత్తం రిజర్వేషన్లను 17 శాతానికి పెంచాలి సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్.

ఖమ్మం ఫిబ్రవరి 09( ప్రజా కలం న్యూస్)

ఎస్ సి వర్గీకరణ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఏక సభ్య కమిషన్ రిపోర్ట్ పై,అంతకు ముందు భారత సుప్రీమ్ కోర్టు వెలువరించిన తీర్పు ఆధారంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్ సి లను %ఆ,దీ,జ% లుగా విభజిస్తూ నిర్ణయం తీసున్నది. గత ముప్పయేళ్ళుగా ఎస్ సి వర్గీకరణ కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎమ్మార్పీఎస్ ) సాగించిన ఉద్యమ విజయంగా సిపిఐ(ఎం–ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ భావిస్తున్నది. నేటి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంలో, ప్రత్యేకించి ఎస్ సి లను A,B,Cలుగా వర్గీకరించే విషయంలో మాదిగ–మాల ఉపకులాలకు సంబంధించిన గ్రూపుల ఏర్పాటులో కొన్ని అవకతవకలు, అపసవ్యతలు చోటుచేసుకున్నాయి. మాదిగలకు దక్కవలసిన 11 శాతం శాతం రిజర్వేషన్లను 9 శాతానికి పరిమితం చేయడం సరైనది కాదు. దీనిని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలి. మాల–మాదిగ ఉపకులాలకు సంబంధించి, మూడవ అతిపెద్ద సెక్షన్ గా ఉన్న " నేతకాని " సమూహం కి సంబంధించిన రిజర్వేషన్లపై ఆయా వర్గాల నుండి వ్యక్తమవుతున్న అభ్యంతరాలను రాష్ట్ర ప్రభుత్వం ఎస్ సి వర్గీకరణపై జిఓలు రూపొందించే లోపే సవరించి, తగిన విధంగా పొందుపరచాలని డిమాండ్ చేస్తున్నాము. ఎస్ సి ల జనాభా పెరినందు వలన పాత కాలంలో వలె రిజర్వేషన్లు 15 శాతం లోపే వుండాలనే విధానాన్ని ఇప్పటికీ అలాగే కొనసాగించడం అర్థరహితం. పెరుగుతున్న మాదిగల జనాభాకి అనుగుణంగా 11 శాతం రిజర్వేషన్లు కేటాయించాలి. అంతేకాకుండా,మొత్తం ఎస్ సి రిజర్వేషన్లను 17 శాతానికి పెంచాలని మా పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. "మేమెంతో మాకంత " నినాదాన్ని ఎస్ సి వర్గీకరణలోనూ కల్పించి, అందుకు అనుగుణంగా తగిన జి ఓలు రూపొందించి, వెంటనే అమలుకు పూనుకోవాలని కోరుతున్నది.

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం ఎస్ సిలు అంతా కలిసి ఐక్యంగా ఉద్యమించాలి!

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తూన్న సరళీకరణ, ప్రైవేటీకరణ, సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాల ఫలితంగా ప్రభుత్వ రంగం నానాటికీ కుంచించుకుపోతూన్నది. నామమాత్రమైపోతూన్నది. విద్య, ఉద్యోగం, ఉపాధి కల్పనా రంగాలలో ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలదే అత్యధిక శాతంగా కొనసాగుతూన్నది. ఈ కారణం రీత్యానే ప్రైవేట్ రంగంలో కూడా ఎస్ సి వర్గీకరణ ప్రకారం విద్యా, ఉద్యోగ రంగాలలో ఎస్ సి రిజర్వేషన్లను తప్పనిసరిగా, తక్షణమే అమలు చేయాలని మా పార్టీ – సిపిఐ(ఎం–ఎల్)న్యూడెమోక్రసీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. రిజర్వేషన్ ల కోసం ఎస్ సి వర్గాలన్నీ , ప్రధానంగా మాల –మాదిగలు తమ మధ్య దశాబ్దాల తరబడి కొనసాగుతోన్న వైషమ్యాలను, విభేదాలనూ పక్కనబెట్టే అన్నదమ్ముల వలె కలిసి ఐక్యంగా ఉద్యమించాలని ఆయా వర్గాలకు మా పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది. తరతరాలుగా అంటరానితనం, అస్పృశ్యత, అవమానాలను అనుభవిస్తూన్న ఎస్ సి వర్గాలన్నీ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం తగిన పోరాట కార్యక్రమానికి నడుం బిగించాలనీ,అంతిమంగా అందరికీ భూమి, ఇల్లు,ఉపాధి, ఆత్మగౌరవం దొరికే సమసమాజం ధ్యేయంగా ముందుకు రావాలని మా పార్టీ కోరుతూన్నది. ఆహ్వానిస్తూన్నది. ఎస్ సి వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా అలుపెరగకుండా పోరాడుతూ వస్తూన్న అసంఖ్యాక మాదిగ,, మాదిగ ఉపాకులాల ప్రజానీకాన్ని మా పార్టీ అభినందిస్తూన్నది. ఉద్యమం సందర్భంగా ప్రాణాలర్పించిన అనేక మంది మృతవీరులకు జోహార్లర్పిస్తున్నది.

## క్రీడలు మంచి ఆరోగ్యాన్ని ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### - వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ గౌడ్

హనుమకొండ జనవరి 9 ప్రజా కలం ప్రతినిధి

వరంగల్ జిల్లా ఓ సిటీ మైదానంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ హాజరై యువజన క్రీడ ఉత్సవాల్లో భాగంగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేయడం జరిగింది.వాలీబాల్ పురుషుల విభాగంలో గీసుకొండ మొదటి బహుమతి ప్రధానం చేశారు. అదేవిధంగా కబడ్డీ మహిళా విభాగంలో భాగంగా నర్సంపేట మొదటి బహుమతి రాగా రెండో బహుమతి గీసుకొండ రావడం జరిగింది రన్నింగ్ మరియు షటిల్ సింగిల్ నర్సంపేట రావడం జరిగింది.అనంతరం యువతను ఉద్దేశించి సిఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని మానసిక ఉల్లాసానికి క్రీడలో ఎంతగానో ఉపయోగపడతాయని యువత గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని క్రీడల్లో రాణించిన వ్యక్తులను స్ఫూర్తిదాయకంగా తీసుకొని భవిష్యత్తులో గొప్ప స్థాయికి వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్,పి ఈ టి లు జలగం రఘువీర్, శ్రీనివాస్,భాష సమ్మయ్య సుభద్రా సురేష్,భిక్షపతి రాజు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

వికారాబాద్ ఫిబ్రవరి 09(ప్రజాకలం ప్రతినిధి )

ఎన్నో సంవత్సరాల తర్వాత పూర్వవిద్యార్థులంతా ఒకచోట కలుసుకోవడాన్ని మించిన ఆనందం ఇంకోటి లేదని, స్కూల్లో చదువుకునే రోజుల్లో జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటే ఆ మధురానుభూతులే వేరు అంటూ మాట్లాడిన తీరు ఆనందభాష్పాలను కలిగించిందని పూర్వ విద్యార్థులన్నారు.ఆదివారం వికారాబాద్ లోని కొండబాలకృష్ణ రెడ్డి గార్డెన్ లో నిర్వహించారు.పూర్వ విద్యార్థులు 22 సంవత్సరాల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కలుసుకున్నారు.నవాబుపేట



మండలం, చించల్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2001%–%02 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.విద్యాబోధనతోనే ఉన్నత స్థాయికి ఎదగారని పూర్వ విద్యార్థులు గురువర్యులను కొనియాడారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పలువురు పూర్వ ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులను అందరినీ కలవడం తమకెంతో సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు.ఎన్నో సంవత్సరాల తర్వాత పూర్వవిద్యార్థులంతా ఒకచోట కలుసుకోవడాన్ని మించిన ఆనందం ఇంకోటి లేదని, స్కూల్లో చదువుకునే రోజుల్లో జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటే ఆ మధురానుభూతులే వేరు అంటూ మాట్లాడిన తీరు ఆనందభాష్పాలను కలిగించిందని పూర్వ విద్యార్థులన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, విద్యార్థినీలు,ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన పరమేశ్వర్,రమేష్,రాజేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి,రవీందర్,కరీష్ కుమార్,అనురాధ,అరుణ చెన్నూబేగం,బంధయ్య మిత్రలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి నిత్యవసర సరుకుల వితరణ.

మధిర ఫిబ్రవరి 9 (ప్రజా కలం ప్రతినిధి)

మధిర పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్కే ఫౌండేషన్ నిత్య అన్నదాత. సామాజిక సేవకులు.శ్రీ పుల్లఖండం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వారి కుమారుడు



శ్రీ పుల్లఖండం సందీప్ స్రవంతి, సాన్విక శ్రీకర్ ఆర్థిక సహకారంతో.ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి నెల రోజులకు సరిపడా 15 రకాల నిత్యవసర కిరాణా సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పుల్ల ఖండం చంద్రశేఖర్ మాధవరపు నాగేశ్వరరావు పుల్ల ఖండం సత్యనారాయణమూర్తి, కురివెళ్ల కృష్ణ, కొత్త మాసు వెంకటేశ్వరరావు, చలువాది చిన్న కృష్ణమూర్తి, మాటూరు మురళీకృష్ణ ,వేములపల్లి విశ్వనాథం, కొల్ల శ్రీనివాసరావు, యడ్లపల్లి శ్రీనివాసరావు, స్వర్ణలత ,నిస్సి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి నిత్యవసర సరుకులను అందజేసిన పుల్లఖండం చంద్రశేఖర్ మరియు సందీప్ స్రవంతి ,సాన్విక, శ్రీకర్ ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మధిర టౌన్ ఎస్హెచ్ఓ గా ట్రైనీ ఐపీఎస్, కోట్టే రుత్విక్ సాయి

మధిర ఫిబ్రవరి 9 (ప్రజా కలం ప్రతినిధి)

మధిర సోమవారం విధుల్లో చేరనున్న ట్రైన్ ఐపీ,ఎస్ మూడు నెలల పాటు టౌన్ ఎస్ఐ గా పని చేయనున్న ఈయన లిఇప్పటివరకు ముగ్గురు ట్రైనీ ఐపీఎస్లకు ప్రొబేషనరీ కాలంలో ఎస్ హెచ్ ఓ విధులకు అవకాశం కల్పించిన పట్టణ పోలీస్ స్టేషన్




## వినయ్ ను సన్మానించిన జమాల్ ఖాన్

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక ఫిబ్రవరి 09:

ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, జేకేసి ట్రస్ట్ చైర్మన్ డా. జమాల్ ఖాన్ ఆదివారం నాడు ఎటపాక లోని వైద్యశాలలో నెల్లిపాక గ్రామానికి చెందిన ముదిగొండ. వినయ్ ను శాలువాతో సన్మానించారు. ఇటీవలే రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఘటనస్థలానికి చేరుకొని వినయ్ క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి, వారిప్రాణాలను కాపుడుతుండటం అభినందనీయమని ఆయన అన్నారు. తమ ట్రస్ట్ ద్వారా విలీన మండలాలలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించి కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.



పాలేరు ఫిబ్రవరి 08 (ప్రజా కలం న్యూస్)

పాలేరు ఆదివారం ఎదులాపురం మున్సిపాలిటీ,జలగం నగర్ కి చెందిన షేక్.హుస్సేన్ ప్యారి గార్ల కుమార్తె నయిమా వివాహ కార్యక్రమం ఖమ్మం కాల్వొడ్డు, మోతి నగర్ టీ ఏం ఫంక్షన్ హాల్ నందు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ కార్యక్రమంలో జలగం నగర్ నాయకులు, హుస్సేన్,గోరే, ,సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి

### -ఖమ్మం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

**ఖమ్మం ఫిబ్రవరి 09 (ప్రజా కలం న్యూస్)**

ఖమ్మం నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు , డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహాక సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



పాల్గొన్నారు.. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలని రాయల నాగేశ్వరరావు అన్నారు.. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రులు అందరూ అభివృద్ధి సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు..6 గ్యారంటీలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు..రైతును రాజును చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు,ఇందులో భాగంగానే మెజార్టీ స్థాయిలో స్థానిక సంస్థలు గెలిచి తుమ్మల కి కానుక ఇవ్వాలని స్పష్టం చేశారు.. గత పది ఏళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని పేర్కొన్నారు.

## అయోధ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి..

పాలేరు ఫిబ్రవరి 09( ప్రజాకలం న్యూస్ )

కూసుమంచి మండలం పరిధిలోని జీళ్ళచెరువు గ్రామానికి చెందిన అయితగాని అయోధ్య(85) గ్యాస్ ట్రోక్ తో చనిపోగా ఆయన పార్థివదేహానికి పాలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి



శ్రీనివాసరెడ్డి ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. జీళ్ళచెరువు గ్రామానికి చెందిన తాజా మాజీ వార్డు సభ్యుడు అయితగాని రంగయ్య తండ్రి అయోధ్య మృతి చెందినట్లు కాంగ్రెస్ గ్రామ పార్టీ నాయకులు గౌరవ రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యక్తిగత సహాయకులు తుంబూరి దయాకర్ రెడ్డికి, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి సమాచారం అందించగా స్పందించిన వారు అయోధ్య నివాసానికి వెళ్ళి పార్థివదేహానికి నివాళ్ళు అర్పించారు. అనంతరం వారి కుమారులు అయితగాని శేఖర్, రంగయ్యలను పరామర్శించారు. ధైర్యం చెప్పారు. అయోధ్య ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, అంబాల లింగయ్య, అయితగాని నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న, నాయకులు గోపగాని వీరబాబు, శేఖర్ రెడ్డి, మద్దెల ఉపేందర్, అయితగాని ప్రభాకర్, ఐ.సైదులు, ఐ.నాగరాజు, జి.రవి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ హయాంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు పెద్దపీట.

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస నాయక్.

( వరంగల్/ పర్వతగిరి) ఫిబ్రవరి 09, ప్రజాకలం ప్రతినిధి.

ఆదివారం పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ బీసీల సమావేశానికి కూడా దొరవారే నాయకత్వం వహించాలా.. బీసీల అంశంపై మాట్లాడడానికి నిర్ణయాలు తీసుకోవడానికి బిఆర్ఎస్ బీసీ నేతలు ఎవరు లేరా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడ్డ 14 నెలలోనే బీసీ డిక్లరేషన్ ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట కట్టుబడి మాట నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం అది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని శ్రీనివాస్ నాయక్ అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు గాని, ఎస్ సి లకు గాని చట్టసభల్లో ముందుండే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు.

క్యాబినెట్లో అసెంబ్లీలో ఆమోదం తెలిపిన వెంటనే రాహుల్ గాంధీ సోనియా గాంధీ కి కృతజ్ఞత సభగా సూర్యాపేటలో మరో సభ మెదక్లో పెట్టాలని నిర్మించిన నాయకుడు రేవంత్ రెడ్డి కి స్తానిక శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజు కి ఈ ప్రాంతానికి చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు రుణపడి ఉంటామని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు కుసం రామచందర్, బూత్ కన్వీనర్ వంగా సాయి, మరో భూత్ కన్వీనర్ బొట్ల కనకరాజు, బొట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గడి మైసమ్మ తల్లి పండుగ సంబురాలు

తుర్కపల్లి, ఫిబ్రవరి 09(ప్రజా కలం ప్రతినిధి)

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గడి మైసమ్మ తల్లి దేవాలయంలో 7వ వార్షికోత్సవం సందర్భంగా గడి మైసమ్మ తల్లి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గడీల వంశస్తుల ఆధ్వర్యంలో గడి మైసమ్మ తల్లికి బోనాలు ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త కోల ఆంజనేయులు,సుగుణమ్మ, శ్రీరాములు ప్రమీల, శ్రీరాములు, పాండు ,యాదగిరి, రామచంద్రం ,లింగం, శ్రీనివాస్, నర్సింలు, జనార్ధన్, రవి ,రాజు, అమరేందర్, రంగయ్య ,బిక్షపతి, చంద్రశేఖర్, సింగం వెంకటేశం, పెండెం రవి , పాల శ్రీనివాస్, మాదాసు జహంగీర్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## వాలీబాల్ టోర్నమెంట్ విజేతలుగా కామారెడ్డి, తాడ్వాయి జట్లు

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 9 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని గండి మాసానిపేట గ్రామంలో బేమరి నరేందర్ గౌడ్ నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ మొదటి,



ద్వితీయ స్థానాల్లో కామారెడ్డి, తాడ్వాయి జట్లు నిలిచాయి. మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు 5000 రూపాయలు నగదు తో పాటు ట్రోఫీ, రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు 2500 రూపాయలతో పాటు ట్రోఫీని అందించడం జరిగింది. ఈ పోటీల్లో 18 జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నరేందర్ గౌడ్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి బంజారా మండల యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక...

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 9 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని ఆల్ ఇండియా బంజారా భవనంలో



ఆదివారం మండల బంజారాల యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని అధ్యక్షుడు మాలోత్ గణేష్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యక్షుడిగా మాలోత్ సుభాష్, ప్రధాన కార్యదర్శిగా కోలా సేవ్య నాయక్, కోశాధికారులుగా దనావత్ బన్సీలాల్, సభావట్ సంగారం నాయక్, సహాయ కార్యదర్శులుగా ఆంగోత్ రాజేంద్రప్రసాద్, మెగావత్ సంతోష్, ప్రచార కమిటీ సభ్యులుగా రాంజీ నాయక్, ప్రధాన సలహాదారులుగా విజయ్, సాంస్కృతి కార్యదర్శులుగా పవర్ సాయి తరుణ్, బన్సీలాల్, క్రీడా కార్యదర్శులుగా సభావత్ కుమార్, విస్లావత్ లక్ష్మణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. రానున్న రోజుల్లో బంజారా సమాజ అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా తండాల యువకులు పాల్గొన్నారు.

## జాతీయ సేవా పురస్కారాన్ని అందుకున్న ఎల్లారెడ్డి వాసి జమీల్ హైమద్

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 9 ప్రజా కలం ప్రతినిధి : జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాలోని చిలకలూరిపేటలో నిర్వహించిన జాతీయ సేవా పురస్కారం 2025 ను కామారెడ్డి జిల్లా




రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్ ఎంపికయ్యారు. ఈ పురస్కారాన్ని ఆయనకు ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, ఆంధ్రప్రదేశ్ పర్యావరణ నిర్వహణ కార్పోరేషన్ చైర్మన్ పొలంరెడ్డి దినేష్ రెడ్డి లు అందజేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ వ్యక్తిగతంగా 27 సార్లు రక్తదానం చేయడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నందు కుగాను జమీల్ హైమద్ కు ఈ పురస్కారాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జమీల్ హైమద్ మాట్లాడుతూ తనకు ఈ పురస్కారం రావడానికి అవకాశం కల్పించిన కామారెడ్డి రక్తదాతల సమూహానికి కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి.

నాగిరెడ్డిపేట్ ఫిబ్రవరి9 ప్రజాకలం

పట్ట భద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు బీజేపీ అభ్యర్థులకు వేసి గెలిపించాలని కోరుతూ బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి హైమవతి రెడ్డి ఓటర్లను కోరారు. ఆదివారం బీజేపీ నాయకులు నాగిరెడ్డిపేట్ మండలం మాలుతుమ్మెద, పోచారం గ్రామాల్లో గల ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును పట్ట భద్రుల అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్స్ అభ్యర్థి కొమురయ్యాలకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలపార్టీ అధ్యక్షుడు మడుపు శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యుడు హన్మాండ్లు,ప్రధాన కార్యదర్శి కిషన్,నాయకులు రాజు,విష్ణు,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## స్వాగో ఇంటీరియర్స్ ను ప్రారంభించిన ఆయిల్ సీడ్స్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి

హనుమకొండ ఫిబ్రవరి 9 ప్రజా కలం ప్రతినిధి




కాజీపేట మడికొండ రెడ్డి కన్వెన్షనల్ పక్కన స్వాగో ఇంటీరియర్స్ తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కో-పరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని షాపును ప్రారంభించారు. అనంతరం కిరణ్ మాట్లాడుతూ గృహానికి సంబంధించిన అన్ని ఇంటీరియర్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొప్రేటర్ కిరణ్,నందీప్ కుమార్,కాజిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మడికొండ గ్రామ ప్రజలు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అరూరి వెంకటమ్మకు నివాళులు అర్పించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

హనుమకొండ ఫిబ్రవరి 9 ప్రజా కలం ప్రతినిధి

స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం ఉప్పుగల్ గ్రామం నందు వర్ధన్నపేట




మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తల్లి కీ.శే. ఆరూరి వెంకటమ్మ ఇటీవల మరణించగా వారి చిత్ర పటానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పంజాల మధుగౌడ్,పెరుమాండ్ల అనిల్ గౌడ్,సమ్మయ్య,కొడారి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ కు ఎల్లవేళలా అండగా ఉంటా: కూరాకుల భారతి

హనుమకొండ ఫిబ్రవరి 9 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ జిల్లా వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్గా రిటైర్డ్ లేబర్ కమిషనర్ కూరాకుల భారతి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గత గవర్నర్ నుంచి భారతికి హనుమకొండ జిల్లా బాధ్యతలను అప్పగిస్తున్నట్లు




వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు ప్రభావతి తెలిపారు. వాకర్స్కు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా ఉంటానని సూచించారు. అనంతరం కురాకుల భారతి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించి గవర్నర్ గా అవకాశం కల్పించిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులందరికీ రుణపడి ఉంటానన్నారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించే దిశగా నిరంతరం కృషి చేస్తానన్నారు. రిటైర్డ్ లేబర్ కమిషనర్ గా పనిచేసిన అనుభవంతో సకాలంలో వాకర్స్ యొక్క పనులను పూర్తిచేసే విధంగా జిల్లా కలెక్టర్ లేదా సంబంధిత మంత్రితో ప్రత్యేకంగా మాట్లాడి వాకర్స్ సమస్యలు అన్నిటిని పరిష్కరిస్తానని భారతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్రభావతి,వాకర్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా మాజీ గవర్నర్ కుమారస్వామి, రాంచంద్రం,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


### రాజపేటలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖాముఖి.....

యాదగిరిగుట్ట,ఫిబ్రవరి 9 ( ప్రజా కలం ప్రతినిధి )

రాజపేట మండల కేంద్రంలో ఎన్ కే కన్వెన్షన్ హాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో రాజపేట మండలానికి సాగునీరు అందించే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నా ని, మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని, రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలు ఆరు గ్యారంటీలో పూర్తిస్థాయిలో అందిస్తామని స్పష్టం చేశారు. ప్రజలను కొన్ని పార్టీలు అయోమయాన్ని గురి చేస్తున్నా యని రాజపేట మండలం ఒక క్రమశిక్షణగల నాయకత్వం తో ముందుకు వెళ్తున్నామని, ఏదేమైనా ఆలేరు అభివృద్ధి తన ఆకాంక్ష అని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గరిగుట్ట పెద్దమ్మతల్లి ఆశీస్సులు తీసుకున్న లక్ష్మారెడ్డి





## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కేఎల్ఆర్ దంపతుల పూజ

## ఘన స్వాగతం పలికిన జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ సేన

మహేశ్వరం, ఫిబ్రవరి 09, (ప్రజా కలం)

హిందూ మతం, దేవుళ్లు ఏ ఒక్కరి సొత్తు కాదు అందరం మత సామరస్యం పాటించినప్పుడే దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ గరిగుట్ట పెద్దమ్మతల్లి జాతర, బోనాల ఉత్సవాల్లో కేఎల్ఆర్ దంపతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ కులం, మతాల మధ్య కొన్ని పార్టీలు చిచ్చు పెట్టి పబ్బం గడుపుకుంటున్నాయని అన్నారు. సమైఖ్య భావన అందరిలో రావాలని మహేశ్వరం నియోజకవర్గం తోపాటు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. జల్ పల్లి మున్సిపాలిటీని గత పాలకుల మాదిరిగా ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాకుండా.... రోడ్డు, డ్రైనేజీ, విద్య, వైద్య వ్యవస్థలు అభివృద్ధి చేసి ప్రజలకు మేలు చేస్తామని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ సతీమణి విజయారెడ్డి... మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. ఏ అవసరం ఉన్నా తనను సంప్రదించాలని మహిళలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, జల్ పల్లి మున్సిపాలిటీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కాటేదాన్ పారిశ్రామిక వాడలో

# భారీ అగ్ని ప్రమాదం

### ప్లాస్టిక్ కంపెనీలో చెలరేగిన మంటలు

### సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఫైర్ సిబ్బంది

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 09,(ప్రజా కలం)





రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి కాటేదాన్ పారిశ్రామిక వాడలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ప్లాస్టిక్ కంపెనీలో చెలరేగిన మంటలు పోలీసులకు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించిన స్థానికులు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పడానికి కృషి చేస్తున్న ఫైర్ సిబ్బంది. ఇప్పటివరకు అంత ఆస్తి నష్టం ఇంకా ఏం జరిగిందనేది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సంవత్సరానికి 12 లక్షల టాక్స్ ఎగవేత








- సాయంత్ర 6 అయితే చాలు ఘాటు వాయువుల విడుదల
- పర్మిషన్ గోరంత చేసే వ్యాపారం కొండంత
- మిర్చి కంపెనీ లో ప్రతి రోజు లక్ష రూపాయల ' సేల్ టాక్స్ ' ఎగవేత
- ఎన్ని సార్లు పిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు
- శనివారం రోజునా కంపెనీ లో అక్రమ కట్టడాలు కూల్చివేయాలని
- కంద పెద్ద నర్సింహా కందుకూర్ ఎంపిఓ కీ వినతి పత్రం అందజేత
- ఆరోగ్యంపై వాయు కాలుష్యం యొక్క కొన్ని ప్రభావాలు
- మహిళల్లో అధిక రక్తపోటు ప్రమాదం

కందుకూరు, ఫిబ్రవరి 09, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండల కేంద్రం మిర్చి కంపెనీ కారణంగా స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వెంటనే మిర్చి కంపెనీ పై చర్యలు తీసుకోవాలని అధికారులను స్థానిక ప్రజలు కోరుతున్నారు. మిర్చి కంపెనీ నుండి సాయంత్ర 6 అయితే చాలు ఘాటు వాయువుల విడుదల అవుతుందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. మిర్చి కంపెనీపై ఎన్ని సార్లు పిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడంలేదని శనివారం రోజునా కంపెనీ లో అక్రమ కట్టడాలు కూల్చివే-యాలని కంద పెద్ద నర్సింహా కందుకూర్ ఎంపిఓ కీ వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు.

ఉబ్బసం సిఓపిడి నలుసు పదార్థాలను పీల్చడం వల్ల మీ నాసికా కుహరం కణజాలం చికాకు కలిగిస్తుంది. ఇది దగ్గు మరియు ముక్కు కారడానికి కారణమవుతుంది. సూక్ష్మ కణాలు మీ ఊపిరితిత్తులకు లోతుగా ప్రయాణిస్తే, అది సంక్రమణకు దారి తీస్తుంది. ఇది శ్వాస ఆడకపోవడానికి దారితీసే వాపును కూడా కలిగిస్తుంది. బాధపడుతున్న ప్రజలు దీర్ఘకాలిక అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ ఆస్తమా ప్రమాదం ఎక్కువగా ఉంటుందని వెంటనే అధికారులు స్పందించి మిర్చి కంపెనీ పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## న్యూ బద్రుక డిగ్రీ కాలేజ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- నాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్న
- 2014-15 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు

కందుకూరు,ఫిబ్రవరి 09, (ప్రజా కలం)




మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ న్యూ బద్రుక డిగ్రీ కళాశాల 2014-15 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం శ్రీశైలం జాతీయ రహదారి చందుపట్ల నర్సింహ రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. విద్యార్థులు లెక్చరర్లను శాలువాతో సన్మానించారు. కళాశాలలో చదువుకునే నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదువుకున్న రోజుల్లో మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉ ందన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు విజయ్ కుమార్, కృష్ణయ్య గౌడ్,నర్సింహ గౌడ్, జనార్ధన్ గౌడ్, సుదర్శన్ రెడ్డి,వెంకటేష్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వేదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు





తలకొండపల్లి ఫిబ్రవరి 9, (ప్రజా కలం )

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామం స్వ-యంభూ వేదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా.. ఆలయ ధర్మకర్తలు గూడ యాదగిరి నరసింహ శాస్త్రి శ్రీనివాసమూర్తి వేద పండితుల అంగరంగ వైభవంగా జరుగుతున్న స్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖామాత్యులు జూపల్లి కృష్ణారావు,కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ట్రస్కొ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పొల్యూషన్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్. రాష్ట్ర వ్యవసాయ కమిటీ సభ్యులు కెవిన్ రెడ్డి.మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ . పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి. వైస్ చైర్మన్ కూన రవి కుమార్ ఏఎంసి డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి అజీమ్ ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ ఏఎంసి వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్. మాజీ కార్పొరేషన్ చైర్మన్ రజిని సాయిచంద్ మాజీ ఎంపీపీ సి ఎల్ శ్రీనివాస్ యాదవ్. తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డిమాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మాసత్యం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి అన్న ప్రసాదం తిరుమణి శేఖర్ గౌడ్ కుటుంబసభ్యులు చేశార-ంమాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మాజీ జెడ్పి కోఆప్షన్ ముజి బు ర్ రెహమాన్ కలిసి స్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామి వారి కళ్యాణం అనంతరం స్వామి వారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగింది.

## వాసవి మాత గుడి కోసం మణికొండలో స్థలం కేటాయించాలి


మొదటి కోర్ కమిటీ సమావేశం నిర్వహించిన : బొడ్డు శ్రీధర్

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 09, (ప్రజా కలం)



వాసవి మాత గుడి కోసం మణికొండలో స్థలం కేటాయించాలని బొడ్డు శ్రీధర్ ఆధ్వర్యంలో మొదటి కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండలో వాసవి మాత అమ్మవారి గుడి నిర్మించడం కోసం మణికొండ లో ఉన్నటువంటి వివిధ ఆర్యవైశ్య సంఘాలు సంఘటితంగా జేఏసీ లాగా ఏర్పడి మొట్టమొదటి కోర్ కమిటీ మీటింగ్ ఎర్రం శ్రీనివాస్ ఇంట్లో బొడ్డు శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. ఈ కోర్ కమిటీ నిర్ణయం మేరకు మణికొండలో వివిధ రాజకీయ పక్షాలను కలిసి వాసవి మాత గుడి కోసం మణికొండలో స్థలం కేటాయించాలి అని విన్నవించాలని నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో సముద్రాల రమేష్, శ్రీహరి, బద్రీనాథ్, నాగరాజు, రత్నం, ప్రవీణ్, సాయిరాం, సురేష్, కృష్ణ, శివ ప్రసాద్, వేణు, స్రవంతి, సమంత,లాస్య ,రక్షిత ,మాధవి,తదితరులు పాల్గొన్నారు.





## (10 ఫిబ్రవరి2025 ,జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం)

### ఆరోగ్యవంత సమాజం.. ఆనందకర బాల్యం కోసం..

# నులిపురుగులను నలిపేద్దాం





కొంకి పురుగులు



ఏలిక పాములు



నులిపురుగులు




పిల్లలు తరచుగా కడుపునొప్పితో గానీ, కాళ్ళు ముఖం ఉబ్బటం గానీ, ఆకలి మందగించడం, నీరసంగా, మందకొడిగా, బరువు తగ్గడం, రక్తహీనత, మలద్వారం చుట్టూ దురద మొదలగు ఏదైనా ఒక లక్షణంతో శారీరకంగా లేదా మానసికంగా అనారోగ్యంతో బాధపడుతుంటే కడుపులో నట్టలు ఉన్నట్టు అనుమానించవచ్చు.కడుపులో క్రిములతో (పొట్టలో నట్టలు) కలిగే అనారోగ్యం వల్ల పిల్లలు సక్రమంగా పాఠశాలకు హాజరు కాకపోవడానికి ఒక కారణమని తెలుసుకుని భారత ప్రభుత్వం 2015 సం. నుండి "జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం (ఎన్.డి.డి.)" కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆనాటి నుంచి ప్రతి ఏటా రెండు సార్లు ఫిబ్రవరి, ఆగస్టు మాసాలలో ఆరు నెలలకోసారి ఎన్.డి.డి.రోజున అన్ని రాష్ట్రాలలో డివార్మింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తూ పిల్లలకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు (ఆల్బెండజోల్ టాబ్లెట్స్) నమిలి మింగించడం జరుగుతుంది. బడిలోపలి పిల్లలతో ప్రారంభించిన ఎన్.డి.డి. కార్యక్రమం ఆ తర్వాత బడిబయట పిల్లలకు మరియు 1సం.చిన్నారుల నుండి 19 సం.ల వయసు పిల్లలందరికీ డీవార్మింగ్ టాబ్లెట్స్ వేయడం జరుగుతుంది. వైద్య ఆరోగ్య శాఖతో పాటు విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్) శాఖల సమన్వయం, సహకారం, సౌజన్యంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఎన్.డి.డి.రోజు,10 ఫిబ్రవరి 2025న 1 నుంచి19 సం.ల పిల్లలకు ఆల్బెండజోల్ 400 ఎం.జి. మాత్రలను నమిలి మింగించడం జరుగుతుంది.

నులిపురుగులు అంటే ఏమిటి? నులి పురుగులనేవి మానవుని ప్రేగులోంచి పోషకాలను,రక్తాన్ని గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవులు ( .మనిషి అతిదేహి అనగా ఆతిథ్యం ఇచ్చేవాడు.నులి పురుగు అతిథి .నులిపురుగులు మూడు రకాలు. ఏలిక పాములు (రౌండ్ వార్మ్), నులి పురుగులు ( పిన్ వార్మ్), కొంకి పురుగులు (హుక్ వార్మ్ ). 1).ఏలిక పాములు (రౌండ్ వార్మ్):వీటి శాస్త్రీయ నామం: అస్కారిస్ లంబ్రికాయిడ్స్ . ఇవి 10నుంచి 20సెం.మీ. పొడవుంటాయి. రోజుకు రెండు లక్షలకు పైగా గుడ్లు పెడతాయి. ఎక్కువ సంఖ్యలో ఏలిక పాములు ఉండటం వల్ల ప్రేవులలో అడ్డు గోడలుగా నిలుస్తాయి. వీటివల్ల అజీర్తి,కడుపు నొప్పి, నీరసం,పోషకాహార లోపం ఏర్పడుతుంది.

2).నులి పురుగులు( పిన్ వార్మ్/త్రెడ్ వార్మ్): ఈ పురుగులు తెల్లని రంగులో సన్నగా దారం పోగులాగా అర అంగుళం పొడవుంటాయి. వీటి శాస్త్రీయ నామం: ఎంటరోబియస్ వెర్మికులారిస్ .ఈ వ్యాధి సంక్రమించిన వ్యక్తి బహిరంగ ప్రదేశంలో మల విసర్జన చేయడం వల్ల మట్టి కలుషితమై ఆ గుడ్లు చేతుల ద్వారా నీరు,ఆహారం ద్వారా ఇతరులకు వ్యాపించును. వీటివల్ల మలద్వారం చుట్టూ దురద,రాత్రిపూట ఎక్కువగా మూత్ర విసర్జన జరుగుతుంది.

3).కొంకి పురుగులు(హుక్ వార్మ్ ):వీటి శాస్త్రీయ నామం:ఎన్కైలో స్టామ డ్యుయోడినాల్ . ఇవి నోటి ద్వారా కాకుండా పాదచర్మం ద్వారా సంక్రమిస్తాయి. కొంకి పురుగులు తమ నోటి దంతాల ద్వారా పేగులకు రంధ్రాలు చేసి రక్తాన్ని పీలుస్తాయి. వీటి గుడ్లు మట్టిలో చేరి ఎనిమిది రోజుల్లో లార్వాగా సన్నని దారం వలె రూపొందుతాయి. ఈ దశలో పాదాల చర్మం ద్వారా శరీరంలోకి వెళ్తాయి. వీటివల్లరక్తహీనత, నీరసం, ఇస్నోఫీలియా ఎక్కువగుట, పిల్లలో శారీరక, మానసిక పెరుగుదల లోపం, కాళ్లవాపులు, ముఖం ఉబ్బడం జరుగుతుంది.

నులిపురుగుల సంక్రమణ వేటి ద్వారా వ్యాపిస్తుంది? పరిసరాలు పరిశుభ్రంగా లేని ప్రాంతాలలో మానవ మలంలో ఉన్న హెల్మిన్తీస్ పరాన్నజీవుల గుడ్ల ద్వారా మట్టి కలుషితం అయి 'మట్టి ద్వారా సంక్రమించే హెల్మిన్తీస్' వ్యాప్తి చెందుతాయి. ఆరుబయట చెప్పులు లేకుండా వట్టి కాళ్ళతో మట్టిలో ఆడుకోవడం. అపరిశుభ్రమైన సురక్షితం కాని నీరు, ఆహారం తీసుకోవడం. భోజనం చేసే ముందు, మలవిసర్జన తర్వాత చేతులు సబ్బు నీటితో కడుక్కోపోవుట. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయుట. పెరిగిన గోళ్లను కత్తిరించక పోవడం. వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పారిశుధ్యం లోపించడం. అపరిశుభ్రమైన ఆకు కూరలు, కాయగూరలు, పండ్లు తీసుకోవడం ద్వారా నులి పురుగులు నోటిద్వారా లేదా అరికాళ్ళ చర్మం ద్వారా సంక్రమిస్తాయి.

ఎవరెవరికి ఎక్కడ మాత్రలు వేస్తారు?జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం అనగా 10 ఫిబ్రవరి 2025 రోజున అంగన్వాడీ కేంద్రాలలోనమోదు చేయబడిన ఒకటి నుంచి ఐదు సం.ల వయస్సు గల చిన్నారులకు మరియు 6 నుంచి 19 సం.ల వయస్సు గల బడి బయట పిల్లలకు అంగన్వాడీ/ఆషా కార్యకర్తలు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తారు.

ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, కాలేజీలలో నమోదు చేయబడిన 6 నుంచి 19 యేళ్ళ పిల్లలందరికీ ఎన్.డి.డి. రోజు ఏ.ఎన్.ఎం.లు, ఉపాధ్యాయులు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తారు. ఆ రోజు పాఠశాలకు వెళ్లని మిస్ అయిన పిల్లలకు 17 ఫిబ్రవరి 2025 (మాప్ అప్ డే) రోజున తిరిగి మాత్రలు వేస్తారు. యింకా అనాథ ఆశ్రమాలు, చైల్డ్ కేర్ సెంటర్లు మరియు చదువుకునే, ఆటలాడుకునే, పనిచేసే అన్ని ప్రదేశాలలో 1 నుంచి 19 సం. వయసున్న పిల్లలకు ఆరోగ్య సిబ్బంది మాత్రలు వేస్తారు. నులిపురుగుల ప్రభావం ఎక్కువగా ఉన్న పిల్లలలో ఈ మాత్ర వేసుకున్న తర్వాత కొందరికి వికారం, స్వల్ప కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు కలుగవచ్చు. కంగారుపడాల్సిన పనిలేదు. వెంటనే స్థానిక వైద్యారోగ్య సిబ్బందికి తెలియజేయాలి. పిల్లలు ఈ మాత్రను డైరెక్ట్ మింగకుండా బాగా నమిలి మింగే విదంగా చూడాలి. నమలకుండా మింగితే నిర్మూలనా ప్రభావం తగ్గే అవకాశం ఉంది.

ఆల్బెండజోల్ మాత్రల మోతాదు:1 నుంచి 2 సం.ల చిన్నారులకు ఆల్బెండజోల్ సగం మాత్ర (200 ) రెండు స్పూన్ల మద్య నలిపి,నీటితో కలిపి మింగిస్తారు. 2 నుంచి 3 సం.ల పిల్లలకు పొడి చేసిన ఒక పూర్తి మాత్ర (400ఎమ్.జి.) మరియు 3 నుంచి 19 సం.ల వయసు పిల్లలు ఆల్బెండజోల్ మాత్ర (400ఎమ్.జి.) భోజనం చేసిన తర్వాత నమిలి నీటితో మింగాలి. యన్.డి.డి. నిర్వహణ సమయంలో అంగన్ వాడీ కేంద్రాలు, పాఠశాలలు,కాలేజీల్లో శుభ్రమైన త్రాగు నీరు,గ్లాసులు ఏర్పాటు చేసుకొని కార్యక్రమం విజయవంతం చేయాలి. ప్రార్థన సమయంలో విద్యార్థులకు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం మరియు చేతులను సబ్బు నీటితో కడుక్కునే పద్ధతులను(హ్యాండ్ వాషింగ్ టెక్నిక్స్) నేర్పిస్తారు.

ఆల్బెండజోల్ మాత్రలు ఎవరు వేసుకోకూడదు? జబ్బులున్న వారు, దీర్ఘకాలికంగా మందులు వాడుతున్న పిల్లలు ఈ మాత్రలు వేసుకోరాదు. ఖాళీ కడుపుతో మాత్రలు వేసుకోరాదు. ఎట్టి పరిస్థితుల్లో టాబ్లెట్ పిల్లవానికి యింటికి యివ్వకూడదు. ఆల్బెండజోల్ మాత్ర పిల్లలకు, పెద్దలకు కూడా సురక్షితమైనది.

నులి పురుగులు రాకుండా నివారణ చర్యలు:బయటకు వెళ్లినప్పుడు చెప్పులు ధరించాలి. సురక్షితమైన నీరు, పరిశుభ్రమైన ఆహార పదార్థాలు తీసుకోవాలి. భోజనం,ఇతర ఆహార పదార్థాలు తినే ముందు, మలవిసర్జన తర్వాత చేతులు సబ్బు నీటితో కడుక్కోవాలి. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకుండా, మరుగు దొడ్లని వాడాలి. పెరిగిన గోళ్లను కత్తిరించి, శుభ్రంగా ఉంచుకోవాలి. పరిశుభ్రంగా కడిగిన ఆకు కూరలు, కాయగూరలు, పండ్లు తీసుకోవాలి. పరిసరాల పారిశుధ్యం,వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా నులి పురుగులు రాకుండా నివారించవచ్చు.

ఆరోగ్యవంతమైన సమాజం, ఆనందకర బాల్యం కోసం ఒక్క మాత్రతో వేలాది నులిపురుగులను నలిపేసి,పిల్లల శారీరక, మానసిక వికాసానికి తోడ్పడే ఈ కార్యక్రమం వంద శాతం కవరేజ్ అయ్యేలా, విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది.(10 ఫిబ్రవరి 2025 జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా)



**నాశబోయిన నరసింహ(నాన),**
కవి,రచయిత,
ఆరోగ్య విస్తరణ అధికారి,8555010108

## శ్రీ కాశి విశ్వనాథ దేవాలయంలో మూడు రోజులపాటు మహాశివరాత్రి ఉత్సవాలు

### భక్తుల ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కమిటీ తీర్మానం



మల్కాజిగిరి,ఫిబ్రవరి09, (ప్రజా కలం ప్రతినిధి)

నేరేడ్మెట్ ప్రధాన రోడ్డులో ఉన్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించాలని ఆలయ కమిటీ తీర్మానం చేశారు.అదివారం ఆలయంలో జరిగిన కమిటీ సమావేశంలో ఉత్సవాలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ నెల 25 నుంచి 27 వరకు ఉత్సవాలు నిర్వహించాలని అదేవిధంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం ఏర్పడి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఆలయం ధ్వజస్తంభం ముందు నిర్మించిన రాజగోపురం పనులు ఇంకా పూర్తి కాలేదు దీంతో భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయంగా ఆలయంలోకి భక్తులను అనుమతించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ వారు తెలిపారు.ఆలయం ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న తరుణంలో నిర్మించిన రాజగోపురం ప్రారంభోత్సవం ఉగాది తర్వాత ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిటీలో చర్చించినట్లు తెలిపారు.

ఈ నెల 25 మంగళవారం ఉదయం రుద్రహొమంతో మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని 26 మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, స్వామివారి స్పర్శ దర్శనం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాల సమయంలో విశేషమైన అభిషేకాలు రాత్రి ఒంటిగంట నుండి శ్రీ శివపార్వతుల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరగనున్నది. 27వ తేదీ బుధవారం రోజు వివిధ దేవాలయ కమిటీల ఆధ్వర్యంలో శ్రీపార్వతీ పరమేశ్వరులకు ఓడి బియ్యం సమర్పించిన అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని సాయంత్రం 6-00 గంటలకు నేరేడ్మెట్ లోని పురవీధులలో శ్రీ శివపార్వతుల ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు జీఎం రమేష్,బి ఎం రాజారామ్,ఏ రాజు, గంగాధరి రాజు,సామల సత్యనారాయణ, గంగాధరి కృష్ణ ,ఎలిమెల గణేష్ ,బి సువర్ణ లక్ష్మిలు తెలిపారు.

## ఆంధ్ర బౌద్ధానికి స్ఫూర్తి స్థలం


### -గ్యార శేఖర్ మహారాజ్



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 09:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బౌద్ధ అనవాలతో నిండివుందన్న విషయం అవగతమే. ఆంధ్ర ప్రభుత్వం బౌద్ధానికి ప్రతీకైన "అమరావతి" ప్రాంతాన్ని రాష్ట్రానికి రాజధాని చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో ఆదరు, కొడవలి, "జిలాకర్ర గూడెం" బీహార్ నలందా యూనివర్సిటీకి ఇక్కడ బ్రాంచ్ గా ఉన్నట్లు ఆదారాలున్నాయి.ఎన్టిఆర్ జిల్లాలో ఘంటశాలలో బౌద్ధ ఆరామాలున్నాయి. విశాఖలో అవకపల్లిలో బౌద్ధ స్థూపాలు, గుంటూర్లో నాగార్జున యూనివర్సిటీలతో నిండివుంది. ఒకప్పుడు ఈ ప్రాంతమంతా బౌద్ధమైందిగా ఉండెది. శనివారం నుంచి మంగళగిరిలో సాగుతున్న "భారత నాస్తిక మేళా"లో ముంబై నిజమాబాద్ చిట్యాల నుంచి ప్రతినిధులు హాజరైయ్యారు.

అయితే ఆదివారం సాయంత్రం ఓ ప్రతినిధిఐన అంబేద్కరైట్ నేత గ్యార శేఖర్ మహారాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరావతిలో భవ్యమైన గౌతముడి విగ్రహం, బుద్ధ మ్యూజియంలో పురవాస్తుశాఖ వారు ఏర్పాటు చేసిన అనేక ప్రాచీన బౌద్ధ శిల్పాలు చూసిన అనంతరం తమకు చాల స్ఫూర్తినిచిందన్నారు. ఐతే తెలంగాణకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయకులు ఇట్టి అమూల్యమైన స్థలాలను పర్యటించాలని కోరారు. తమ బహుజన విముక్తి పోరాటానికి ఇవీ మరింత స్ఫూర్తినిస్తుందన్నారు. డాక్టర్ అంబేద్కర్ మన దేశ ప్రజలకు ఇచ్చిన "భారతాన్ని తిరిగి బౌద్ధమయం" చేయాలన్న పిలుపు సార్థకత ఉంటుందని శేఖర్ మహారాజ్ అన్నారు. ఇందులో జర్నలిస్ట్ అంగులి మాలజీ, డి.ఎల్ మాలజీ, మూలనివాసి మాలజీ లతోపాటు 2రోజుల నాస్తిక మేళా, పర్యటనకు సంఘ సేవకురాలు మల్లిపూడి షర్మిల గారు సహకారం అందించారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com